www.prajadarbar.net

31 YEARS

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 60 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | FRIDAY, 13 JUNE 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00



# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం
- మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా



**గాంధీనగర్, ప్రజాదర్బార్ :** మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన ...(మిగతా 4లో)

## ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం.



## విమాన ప్రమాదం పై మోడీ దిగ్భ్రాంతి

కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా

తక్షణం వెళ్లి సహాయక చర్చలు పర్యవేక్షించాలని ఆదేశం



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో ...(మిగతా 4లో)

## కూతురు కోసం లండన్ బయల్దేరిన రూపానీ

అంతలోనే విమాన ప్రమాదంలో మృత్యువాత

ఘటనపై సర్వత్రా దిగ్భ్రాంతి



**గాంధీనగర్, ప్రజాదర్బార్:** అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఈ జాబితాలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగిస్, ఒకరు ...(మిగతా 4లో)

## విమాన దుర్ఘటన మహా విషాదం

ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా

దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు

కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**అహ్మదాబాద్, ప్రజాదర్బార్ :** అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు- చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

**మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం**

**ప్రమాదంలో రమేశ్ అనే వ్యక్తి మృత్యుంజయుడు**

**టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల**

**అహ్మదాబాద్, ప్రజాదర్బార్ :** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ...(మిగతా 4లో)

## సంతాపం తెలిపిన హరీష్ రావు



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుప్పకూలిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు.

## డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

ఉత్పత్తి.. నాణ్యతలపై పలు సందేహాలు

**అహ్మదాబాద్, ప్రజాదర్బార్ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండిమా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై ...(మిగతా 4లో)



# మంత్రి పిలుపుకు మంచి స్పందన





**మక్తల్ జూన్ 12 ప్రజా దర్బార్**

మక్తల్ నియోజకవర్గం పెద్దలు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రి అయిన శుభ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పుస్తకాలు పూల కుండీలు పెన్నులతో గౌరవ మంత్రిని ఘనంగా సత్కరించి వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమంలో భాగంగా శాలువలు పూలతో వృధా ఖర్చులు చేయకుండా సన్మానానికి వచ్చేవారు పెన్నులు పుస్తకాలు పూల కుండీలతో మాత్రమే రావాలని పిలుపునివ్వగా అట్టి పిలుపుకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయా శాఖల అధికారుల నుండి విశేష స్పందన రావడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మొదటి రోజే పాఠ్యపుస్తకాలు

**విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు**

**ప్రభుత్వ పాఠశాలల్లోనూ సమయానికి సరఫరా**

**ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మీనా చేతుల మీదుగా పంపిణీ**



**కొందుర్గు, జూన్ 12(ప్రజాదర్బార్):-**

తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్‌లు విద్యార్థులకు సమయానికి అందించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం బైరంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో, ప్రధానోపాధ్యాయురాలు మీనా పిల్లలకు మొదటి రోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ సందడిగా మారింది. విద్యార్థులు కొత్త పుస్తకాలను, వస్త్రాలను అందుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా మొదటి రోజే ఇంత సమర్ధవంతంగా పంపిణీ జరగడం చాలా ప్రత్యేకం అని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనల వర్షం కురిపించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి ఆలస్యం లేకుండా పిల్లలకు అవసరమైన సామగ్రిని సిద్ధం చేయడం, విద్యపై ఆసక్తి పెంచేలా చర్యలు తీసుకోవడం ఇదే నిజమైన అభివృద్ధి సూచిక అని హెచ్ఎం మీనా అన్నారు. చిన్నారుల్లో చదువు పట్ల ఆసక్తిని రేకెత్తించేలా టీచర్ల సేవాభావం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల అవసరాలపైన దృష్టి పెట్టి, తల్లిదండ్రులపై భారం పడకుండా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అభినందనీయమని పలువురు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, మహిళలు పాల్గొని ఈ సదుపాయాలను స్వాగతించారు.

# క్రీడా, యువజన, మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖల కేటాయింపుపై హర్షం

**ధన్యవాదాలు తెలిపిన మక్తల్ కాంగ్రెస్ నేతలు**



**మక్తల్ జూన్ 12 ప్రజా దర్బార్**

మక్తల్ నియోజకవర్గం ఇటీవలే తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారికి తెలంగాణ రాష్ట్ర క్రీడా, యువజన , మత్స్య పశుసంవర్ధక డైరీ శాఖలో కేటాయించడంపై మక్తల్ కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , కోమటిరెడ్డి ఇతర మంత్రులు, సహకరించిన కాంగ్రెస్ నాయకులు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకొని ఉన్న వాకిటి శ్రీహరి లాంటి సామాన్య వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చి అందలమెక్కించిన సంఘటన కేవలం కాంగ్రెస్ పార్టీలోనే జరుగుతుందని, తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వ్యక్తులకు పదవులు ఖాయమనే భరోసా.. వాకిటి శ్రీహరితో రుజువైందని, ఇలాంటివి ఇతర ఏ పార్టీల్లోనూ సాధ్యం కావని.. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి గారికి కేటాయించిన శాఖలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించి, అన్ని జిల్లాల్లోనూ ఆయా శాఖల పరంగా ముందంజలో ఉండేలా ఆయనకు అందరూ సహకరించాలని కోరారు.

# విద్యార్థులకు స్వాగతం పలికిన అధికారులు,ఉపాధ్యాయులు



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ జూన్ 12**

ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ముగియడంతో బడిగంట మోగింది. గురువారం నుంచి స్కూళ్లు రీ ఓపెన్ అయ్యాయి. ఈ నేపథ్యంలో సింగరేణి మండల విద్యాశాఖాధికారులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలతో అవస్థలు పడకుండా పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించారు. జూన్ 12వ తేదీన రీ ఓపెన్ చేసే స్కూల్స్?లో విద్యార్థులను స్వాగతిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా ఓ పండుగ వాతావరణం తలపించేలా స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీల ప్రతినిధులను ఆహ్వానించి హంగామా చేశారు. అహ్లాదకరమైన వాతావరణంలో ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలు. మండల కేంద్రంలో ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు సింగరేణి మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేంద్ర, మండల విద్యాశాఖ అధికారి జయరాజు విద్యార్థులకు పువ్వులు ఇస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జయరాజు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన బడిబాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల సంఖ్యను పెంచాలని , మన ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశాలలు దీటుగా పనిచేస్తున్నాయని, పదో తరగతి లో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని తెలియజేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని ,ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యా బోధన ,ఏ ఎక్స్‌ఏ కంప్యూటర్ విద్య బోధన, ఉచిత ఏకరూప దుస్తులు ,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం, ప్రభుత్వ పాఠశాల, విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్య తీసుకోవాలని సూచించారు. సింగరేణి మండలంలో పదవ తరగతి ఫలితాలపై పాస్ పర్సంటేజ్ చూసి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు, మండల అభివృద్ధి అధికారి సురేందర్ అభినందించారు. సింగరేణి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అందరికి కూడా టై బెల్టులు కావాలని విద్యాశాఖ అధికారి జయరాజు ఒక సూచన చేశారు. ఆ సూచనకు స్పందించిన కారేపల్లికి చెందిన అడ్వకేట్ మహమ్మద్ నజీర్ పాషా, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఇద్దరు విద్యార్థులకు టై , బెల్టులు కొనటానికి విరాళాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. శ్యాం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండం రమేష్, పాఠశాల సిబ్బంది, ఐ కె పి ఏ పి ఎమ్ వెంకటేశ్వర్లు, సీసీ లు సొందు సాహెబ్, చైతన్య , మహిళా సంఘ సభ్యురాలు, సిపిఎం ప్రధాన కార్యదర్శి కే.నరేంద్ర , నాయకులు రవి, టీచర్ లక్ష్మణ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోతిలాల్, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.





# సేవ, సుశాసన్, గరీబ్ కళ్యాణ్ : 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ ప్రగతిని వివరించిన బీజేపీ




**ప్రజాధర్బార్(వరంగల్)జూన్ 12:**

"సేవ, సుశాసన్, గరీబ్ కళ్యాణ్ కి 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం" అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వరంగల్‌లోని ఒక సమావేశ మందిరంలో మీడియా సమావేశాన్ని నిర్వహించింది. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో ప్రముఖంగా వివరించారు. ఈ మీడియా సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించిందని పునరుద్ఘాటించారు. "అభివృద్ధి, సంక్షేమం, మంచి పాలన" అనే మూడు స్తంభాలపై మోదీ ప్రభుత్వం తన ప్రయాణాన్ని సాగించిందని వారు వివరించారు.

**ఎమ్మెల్సీ మల్క కొమరయ్య :**

కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, గరీబ్ కళ్యాణ్ పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు సామాన్యులకు ఎలా లబ్ధి చేకూర్చాయో ఉదాహరణలతో వివరించారు. ముఖ్యంగా తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకాల ప్రభావం అద్భుతంగా ఉందని ఆయన అన్నారు.

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ:**

గత దశాబ్ద కాలంలో దేశం సుస్థిరమైన పాలనను, అవినీతి రహిత ప్రభుత్వాన్ని చూసిందని అన్నారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా దేశం ఆర్థికంగా బలోపేతమైందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని తెలిపారు. "సంకల్పంతో సాకారం" అనే నినాదానికి అనుగుణంగా మోదీ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందని, ఇది ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచిందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను నాయకులు వివరించారు. తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ కట్టుబడి ఉందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# సుబేదారి ఎస్‌ఎహెచ్ఓగా ఇన్‌స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**సత్యనారాయణ రెడ్డి స్వాగతం**




**ప్రజాధర్బార్(వరంగల్ క్రైమ్)జూన్ 12:**

సుబేదారి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఇన్‌స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో ఈ బాధ్యతలు నిర్వర్తించిన ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి రంజిత్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్నేహపూర్వకంగా స్వాగతం పలికారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ అనుభవం కలిగిన రంజిత్ కుమార్ గతంలో పలు కీలక హోదాల్లో పనిచేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయనకు మంచి పేరుంది. సుబేదారి ప్రాంతం వరంగల్‌లో కీలకమైన ప్రదేశం కావడంతో ఇక్కడ శాంతిభద్రతల నిర్వహణకు ఆయన అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్ మాట్లా డుతూ ప్రజలతో స్నేహ పూర్వక వాతావరణాన్ని కొనసాగిస్తూనే, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించ డానికి ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని హితవు పలికారు.



# సి.నా.రె. గా పేరొందిన సింగిరెడ్డి నారాయణరెడ్డి 8వ వర్ధంతి సినారె గ్రంధాలయంలో కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల, జూన్ 12, ప్రజాదర్బార్ ప్రతినిధి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సి.నా.రె. గా పేరొందిన సింగిరెడ్డి నారాయణరెడ్డి 8 వ వర్ధంతి సినారె గ్రంథాలయం లో కార్యక్రమం జరిగింది . గురువారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు కవి, సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన ఎనలేని సేవలు మరువలేనివని అని కొనియాడారు . జిల్లా అధ్యక్షులు ఎలగొండ రవి మాట్లాడుతూ సినారె గారు 1988లో విశ్వంభర కావ్యానికి ప్రతిష్మాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది. సినారె రాజ్యసభ సభ్యునిగా పనిచేసాడు. తెలుగు చలన చిత్ర రంగంలో అతను రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. జిల్లా కీర్తిని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత సినారె గారిది. జిల్లా కవులకు ఆదర్శం. వారి అడుగు జాడల్లో నడుస్తూ కవిత్వం ద్వారా సమాజంలో చైతన్యం నింపే ప్రయత్నం చేయాలి. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు ఎలగొండ రవి, ఉపాధ్యక్షులు వెంగళ లక్ష్మణ్, బూర దేవానందం,జిల్లా గౌరవ సలహా దారులు జనపాల శంకరయ్య,యువ విభాగం ఇంచార్జ్ అంకారపు రవి,గుండెల్లి వంశీ ,లైబ్రేరియన్ శంకరయ్య ,దొంత దేవదాస్ పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
FRIDAY, 13 JUNE 2025

# సంపాదకీయం

## పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేవ్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్‌ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పోలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధంచినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్‌ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగ్గటుకుంది. ప్రజాస్వామ్యబద్దంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగాలి.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలి ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, జూన్ 12 (ప్రజాదర్బార్)** ఈరోజు 2025 విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రో,, జయశంకర్ బడి బాట కార్య క్రమంలో భాగంగా మొదటి రోజు పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ లో పాల్గొన్న శాసనసభ్యులు బిబత్తుల లక్ష్మారెడ్డి – బి ఎల్ ఆర్ మరియు ఎమ్మెల్సీ శంకర్ నాయక్. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ మరియు యూనిఫాం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్ లో మరియు దామరచర్ల మండల కేంద్రంలోనీ ప్రభుత్వ పాఠశాలలో పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ మరియు యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేస్తూ.విద్య కి పెద్దపీట వేస్తుంది అందులో భాగంగానే గతంలో లాగా నిర్లక్ష్యం చేయకుండా.. మొట్టమొదటిసారి ప్రభుత్వ పాఠశాలల ప్రారంభ దినం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్ అందజేసి మార్పునకు ముందడుగేశాము అని అన్నారు.అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం అని అన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా పట్టణాలలో ప్రభుత్వ బడులలో విద్య

**ఎల్బీనగర్ జూన్ 12 (ప్రజా దర్బార్ )** పాఠశాలల్లోనే అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చదువుతూ ప్రయోజకులవుతారని ఆశిస్తూ, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు అన్నారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని విద్యార్థులు మరియు విద్యార్థినులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో కృషి చేస్తోన్న ఉపాధ్యాయులు ఎంతో నాణ్యమైన బోధన అందిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ ఇస్తున్నాయి. రాబోయే రోజుల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి తెలిపారు.అదేవిధంగా, గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో మెరిసిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు దినేష్ కుమార్ నాయకులు సుమన్ గౌడ్, నరసింహారావు, సతీష్ గౌడ్, గడ్డం మల్లేష్, రాఘవేంద్రరావు, మనోజ్, సతీష్, కృష్ణ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పిఆర్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి-రమావత్ వినోద్ నాయక్



**దేవరకొండ (కొండ మల్లేపల్లి), జూన్ 12, (ప్రజాదర్బార్):** కొండ మల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్పిఆర్ పాఠశాల పేరుతో ప్రభుత్వా అనుమతులు లేకుండా అడ్మిషన్లను కొనసాగిస్తున్న ఎస్పీఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని గురువారం కొండ మల్లేపల్లి మండల విద్యాశాఖ అధికారి రమావత్ నాగేశ్వరరావు నాయక్ కు ఫిర్యాదు పత్రాన్ని అందజేసిన ఆల్ ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (ఏఐఎస్ఎస్) దేవరకొండ నియోజకవర్గ నాయకులు రమావత్ వినోద్ నాయక్. అనంతరం వారు మాట్లాడుతూ ఒక పాఠశాల గుర్తింపు కలిగి ఉండి అదే పాఠశాల పేరు తో కాకుండా ఎస్పిఆర్ పాఠశాల పేరిట అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను మభ్యపెట్టీ, మోసగిస్తూ అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్న పాఠశాల, యాజమాన్యం పై తక్షణం చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు పత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

# జూన్ 14, 2025న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి : పీ నీరజ



**రాజన్న సిరిసిల్ల, జూన్ - 12, ప్రజాదర్బార్ ప్రతినిది:** జూన్ 14వ తేది శని వారం రోజున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు, కక్షిదార్లు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు సంబంధించిన సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.

# సామెతలతో హితబోధ శతకం పుస్తకావిష్కరణ

**మిర్యాలగూడ,జూన్12(ప్రజాదర్బార్)** సామెతలతో పద్యాలనేది ఎవరు చేపట్టని కొత్త ప్రక్రియగా.. తేలికైన పదాలతో 102 సామెతలతో చక్కటి పద్యాలను ఆటవెలదిలో రచయిత రాసినట్లు కార్యక్రమ అధ్యక్షులు.అష్టావధాని శ్రీ కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి తెలిపారు.బుధవారం స్థానిక విద్యానగర్ కాలనీ వరసిద్ధి వినాయక దేవాలయంలో భాషా ప్రవీణ వారణాసి ఆంజనేయులు రచించిన సామెతలతో హితబోధ శతకము పుస్తకావిష్కరణలో కవులు, కళాకారులు, తెలుగు భాష ప్రవీణుల, పండితుల హర్షధ్వానాల మధ్యన జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృగశిర కార్తె పూర్ణిమలో ఏరువాక సాగుతున్నట్లుగా సామెతలతో హితబోధ శతకం అజరామర కీర్తిని పొందినట్లు వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులు తడకమళ్ళ రామచంద్రరావు, తెలంగాణ నాటక




సమాజాల సమాఖ్య వ్యవస్థాపకులు పులి కృష్ణమూర్తి శర్మ, వారణాసి కోటేశ్వర శర్మ, శ్రీధర శర్మ, నందికొండ చంద్రయ్య, పుల్లభట్ల లక్ష్మీనారాయణ శర్మ, లక్ష్మీ నరసయ్య, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.






ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

FRIDAY, 13 JUNE 2025

మొదటి పేజీ తరువాయి

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది.

## కూతరు కోసం లండన్ బయలేదరిన రూపానీ

కెనడియన్, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. ఈ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం మరణించారు. మరోవైపు 50 మృతదేహాలను విమాన శకలాల నుంచి వెలికి తీశారు. సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరే అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్టు అధికారులు ప్రకటించారు.ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యలంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణ మయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు- విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు- స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్ లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## విమాన ప్రమాదం మోడీ దిగ్భ్రాంతి

మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

11ఏ సీటు- ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 241 మంది మరణించారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. న్యూఢిల్లీ నుంచి వయా అహ్మదాబాద్ మీదగా లండన్‌కు ఈ విమానం వెళ్తోంది. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడులు వేర్వేరుగా అహ్మదాబాద్‌కు చేరుకుని ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు.

## డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ -గ్రేడ్ -టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ -టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు- ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**ఎంపీడీవో గ్యామా, ఎంఈఓ వెంకట్**

**దోమలోని బాలికల పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ**




**దోమ, ప్రజా దర్బార్, (జూన్ 12)**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంపీడీవో గ్యామా, ఎంఈఓ వెంకట్ అన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ విద్యతో కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో సదుపాయాలను కల్పిస్తుందని,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బోధన, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంతో పాటు తదితర సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు.అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందిస్తూ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారని, తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సురేష్,సీసీ జంగయ్య,శేఖర్ గౌడ్, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నగర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 'ది ఓబీసీ అప్రైజింగ్' పుస్తక ఆవిష్కరణ, వివరాల వెల్లడి




**నిజామాబాద్, జూన్ 12: ప్రజా దర్బార్ ప్రతినిధి:**

నిజామాబాద్ నగర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ది ఓబీసీ అప్రైజింగ్ పుస్తక ఆవిష్కరణ వివరాలను వెల్లడించారు. ప్రముఖ ఐఏఎస్ అధికారి, మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి మరియు హైకోర్టు న్యాయవాది పృథ్వీరాజ్ సింగ్ సంయుక్తంగా రచించిన ఈ పుస్తకం, జూన్ 14, 2025న ఉదయం 10 గంటలకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం (పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ) లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఘనంగా ఆవిష్కరించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

**ది ఓబీసీ అప్రైజింగ్': ఆరేళ్ల లోతైన పరిశోధన ఫలితం**

ఆరేళ్లపాటు సాగిన లోతైన పరిశోధన ఆరు రాష్ట్రాల్లో జరిపిన విస్తృత అధ్యయనం, మరియు నిశిత విశ్లేషణల ఫలితమే ఈ "ది ఓబీసీ అప్రైజింగ్" పుస్తకం. దేశంలో వెనుకబడిన బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలను ఈ పుస్తకంలో విపులంగా పొందుపరిచారు రచయితలు ఆరు భారతీయ రాష్ట్రాల్లో పర్యటించి, అధ్యాపకులు, రాజకీయ నాయకులు, విద్యార్థి నేతలు, సామాజిక కార్యకర్తలు వంటి అనేక రంగాల ప్రముఖులతో విస్తృతంగా చర్చలు జరిపారు. ఓబీసీ వర్గాలలో పెరుగుతున్న అసమానతలను, వాటి ఆధారంగా సామాజిక, రాజకీయ ఉద్యమాలను విశ్లేషించే సమగ్ర ప్రయత్నంగా ఈ పుస్తకం నిలుస్తుంది. 9 విభాగాలుగా పుస్తకంలోని ముఖ్యాంశాలు ఈ పుస్తకం మొత్తం 9 విభాగాలుగా రూపొందించబడింది. ఇందులో బ్రిటిష్ పాలనలో కుల వృత్తులపై జరిగిన సామాజిక-ఆర్థిక దోపిడీ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. అంతేకాకుండా, స్వాతంత్ర్యానంతరం ఓబీసీల స్థితిగతులు, వివిధ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంస్కరణలు, వాటి ప్రభావం, రిజర్వేషన్ల అమలులో ఎదురైన సవాళ్లు, బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, విద్య, ఉపాధి రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, సామాజిక న్యాయం కోసం జరిగిన పోరాటాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలను ఈ పుస్తకం లోతుగా విశ్లేషిస్తుంది. ఓబీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి ఈ పుస్తకం ఒక సమగ్ర మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశిస్తున్నారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు, న్యాయ నిపుణులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ విలేకరుల సమావేశంలో నగర పద్మశాలి అధ్యక్షులు పెంట దత్తాద్రి, కార్యదర్శి చౌటు భూమేశ్వర్, కోశాధికారి మోర సాయిలు, ఉపాధ్యక్షులు ఏనగందుల మురళి, దుబ్బ రాజాం, బాగుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు అవధూత రాములు, ఏనుగందుల సుభాష్, బూస రవి, భూష శ్రీనివాస్, కస్తూరి గంగారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ మొబైల్స్ ప్రారంభించిన దొంతి అవియుక్త్ రెడ్డి

**ప్రజాదర్బార్ (నర్సంపేట),జూన్ 12 :**




నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరే సూరయ్య కుమారుడు కుమారస్వామి హనుమకొండలోని నయింనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఆర్ (రాఖీ) మొబైల్స్ షాపును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి గురువారం లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దొంతి అవియుక్త్ రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా వ్యాపారం ప్రారంభించిన కుమారస్వామికి శుభాకాంక్షలు తెలిపారు. యువత నూతన వ్యాపారాలు చేపట్టి ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, ఎన్ఎస్‌యూఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్, యువజన నాయకులు రాకేష్, రాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు నుండి ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించిన నెహ్రూ నగర్ సర్పంచ్



**నిజామాబాద్ జూన్ 12: ప్రజా దర్బార్ ప్రతినిధి:**

రూరల్ మండల్ నెహ్రూ నగర్ గ్రామ సర్పంచ్ అమానుల్లా ఖాన్ తన పిల్లలు ఇద్దరిని ప్రైవేటు పాఠశాలలో చదువు మాన్పించి సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషి, సారంగాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న శ్రమ తనను ఆకర్షించాయని అందుకే తన పిల్లలను ఈ పాఠశాలలో చేర్పిస్తున్నానని ఆయన అన్నారు. తన కొడుకు షేక్ అల్తామస్ ను ఎనిమిదవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో, తన కుమార్తె అక్సాఫీర్ దోస్ ను ఏడవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో చేర్పించారు. తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చే నెహ్రూ నగర్ సర్పంచ్ ఆదర్శంగా నిలిచాడని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ గౌడ్, రవికుమార్,, సాదుల నరసయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గోపాల్, రాధాకృష్ణ, జావిద్, డాక్టర్ గంగాధర్, విద్యాసాగర్, ఘనపురం దేవేందర్, కృష్ణంరాజు, స్వరూప, సుజాత, అనిత, లలిత, శ్రీలత, కె లలిత పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.





# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ ఇంచార్జ్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ అధికారులు, పట్టణ వార్డు ఇంచార్జీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈసందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ బాన్సువాడ పట్టణ కేంద్రంలో మొదటి విడతగా 260 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. ఇల్లు నిర్మాణం కోసం అవసరమయ్యే ఇసుక అతి తక్కువ ధరలో అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. బీర్కూర్, కిష్టాపూర్, చింలోలి, దామరంచ ఈ నాలుగు క్వారీల నుండి ఇసుక అందుబాటులో ఉందన్నారు. స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునేవారు ఎల్ 1 కేటగిరీ కిందికి వస్తారు, స్థలం లేని వారు ఎల్ 2 కేటగిరి కిందికి వస్తారన్నారు. బాన్సువాడలో 2500 ఇల్లు డబుల్ బెడ్ రూం నిర్మించి ఇచ్చామన్నారు ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా స్థలం ఉన్న వారికి 260 ఇల్లు మంజూరు అయ్యాయి, స్థలం లేని ఎల్ 2 కేటగిరి వారి వివరాలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. ప్రతి ఒక్క వార్డు ఇంచార్జి విధిగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఇంటి నిర్మాణంపై అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, సొసైటీ ఛైర్మన్ కృష్ణ రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ గంగాధర్, ఏజాజ్, అంజిరెడ్డి, అసద్, నార్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్‌లో దళితబంధు లబ్ధిదారులకు వాహనాలు పంపిణీ




**నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 12, ప్రజాదర్బార్:**

నిజాంసాగర్ మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అచ్చంపేట్ గ్రామానికి చెందిన ప్రమీల,నాగమణిలకు దళితబంధు పథకం కింద వాహనాలు మంజూరు కావడంతో లబ్ధిదారులకు వాహనం తాళంను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఎంపీడీఓ గంగాధర్ అందజేశారు.ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ వాహనం మంచిగా నడుపుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగలి కృష్ణ,మంద బాల్ రాం, బంగ్లా ప్రవీన్, శంకు లక్ష్మయ్య, అంజయ్య, రాము రాథోడ్, గపూర్,విఠల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
FRIDAY, 13 JUNE 2025

# ఎస్.పి.ఆర్ పాఠశాలపై చర్యలేవి?!







### ఒకే భవనంలో రెండు పేర్లతో పాఠశాల నిర్వహణ

### అయోమయానికి గురవుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

### ఎంఈఓ నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు

### ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారుల తీరుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

**దేవరకొండ (కొండ మల్లేపల్లి), జూన్ 12, (ప్రజాదర్బార్):** కొండ మల్లేపల్లి మండల కేంద్రంలోని విద్యాశాఖ అనుమతి లేని ఎస్.పి.ఆర్ పాఠశాల అక్రమంగా నడుస్తున్నా, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గౌతమి హై స్కూల్ కు మాత్రమే విద్యాశాఖ అనుమతి ఉన్నప్పటికీ, అదే ప్రాంగణంలో ఎస్.పి.ఆర్ పాఠశాల అనే పేరుతో అనుమతి లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఒకే భవనంలో రెండు వేర్వేరు పేర్లతో పాఠశాలలను నడపడం, బహిరంగంగా రెండు పాఠశాలల కరపత్రాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని విద్యార్థి సంఘం నేతలు పేర్కొంటున్నారు.

**నిబంధనల ఉల్లంఘన -విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదం**

పాఠశాల పేరు మార్చాలన్నా, కొత్త పేరుతో నిర్వహించాలన్నా విద్యాశాఖ అనుమతి తప్పనిసరి. అయితే గౌతమి హై స్కూల్ అనుమతిని అడ్డుపెట్టుకొని ఎస్.పి.ఆర్ స్కూల్ పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా కార్యకలాపాలు సాగిస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయి. అనుమతి లేని పాఠశాలలో పిల్లలను చేర్పించడం వల్ల భవిష్యత్తులో సర్టిఫికెట్ల చెల్లుబాటు, ప్రభుత్వ పథకాల అర్హత, భవిష్యత్ విద్యపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కనీస ప్రమాణాలు పాటించకపోవడం వల్ల విద్యా నాణ్యత కూడా దెబ్బతింటుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మండల విద్యాశాఖ అధికారిపై తీవ్ర ఆరోపణలు**

ఈ అక్రమ పాఠశాల నిర్వహణపై మండల విద్యాధికారి (ఎంఈఓ) దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ, ఆయన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఎంఈఓ నిర్లక్ష్యం వెనుక ఏమైనా కారణాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని, వెంటనే ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



కర్ణకంటి రజనీకాంత్



రమావత్ వినోద్ నాయక్

**“విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం దారుణం” కర్ణకంటి రజనీకాంత్. ౹తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ (టీజేఎస్ఎఫ్)**




**దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్**

ఒకే భవనంలో రెండు వేర్వేరు పేర్లతో పాఠశాలలు నడపడం, అందులోనూ ఎస్.పి.ఆర్ స్కూల్ పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహించడం విద్యావ్యవస్థకు పట్టిన చీడ. ఇది విద్యార్థుల గుర్తింపును ప్రమాదంలో పడేస్తుంది, వారి సర్టిఫికెట్ల విలువను తగ్గిస్తుంది. ఎంఈఓ వంటి విద్యాధికారులు నిద్రపోతున్నారా? మేము డిమాండ్ చేస్తున్నాం, వెంటనే ఎస్.పి.ఆర్ పేరుతో నడుస్తున్న ఈ అక్రమ పాఠశాలను మూసివేయాలి. లేకపోతే మా సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, ఒకే భవనంలో రెండు పేర్లతో పాఠశాలలను నడపడం అనేది సిగ్గుచేటు:లి -రామావత్ వినోద్ నాయక్. -ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (ఏఐఎస్ఎస్) దేవరకొండ నియోజకవర్గ నాయకులు. ముఖ్యంగా అనుమతులు లేని ఎస్.పి.ఆర్ పాఠశాల నడపడం విద్యా మాఫియాకు నిదర్శనం. ఎంఈఓ ఈ విషయంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. లేకపోతే, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం మేము చట్టపరమైన పోరాటానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ విషయంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి కల సాకారం

### కొత్తూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి

### ఇన్ముల్ నర్వలో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన





**కొత్తూరు, జూన్ 12 (ప్రజా దర్బార్):** ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయని ప్రజలు కన్నకల సాకారం అవుతున్నాయని కొత్తూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి తెలిపారు. గురువారం కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామంలోనీ దళిత , గిరిజన,బీసీ కాలనీలలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలకు హరినాథ్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ప్రోసిడింగులను అందజేశారు.ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో మొదటి విడతలు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశామని మరిన్ని విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్లుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల తోపాటు గృహ జ్యోతి, రేషన్ షాపులలో సన్న బియ్యం,రూ,500 లకు గ్యాస్ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అయన వివరించారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలో రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.రైతు భరోసా,రుణమాఫీ పథకాలతో రైతన్నలకు అన్ని రకాలుగా అదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన కొనియాడారు.ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంటనోళ్ల ఆంజనేయులు,బాసు నాయక్,మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర రవి నాయక్, మాజీ ఎంపీటీసీ ఎన్నం బలవంత్ రెడ్డి, కరోబార్ రాజు,గోపాల్ నాయక్, రామ్ చందర్‌లు పాల్గొన్నారు.

## 32వ డివిజన్‌లో ‘అమ్మ మాట - అంగన్వాడి బాట’ ప్రారంభం

**ప్రజాధర్బార్ వరంగల్ తూర్పు, జూన్ 12:** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి గురువారం “అమ్మ మాట - అంగన్వాడి బాట” కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మ రవి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు అనుబంధ పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను అందిస్తోందని తెలిపారు. జూన్ 15 నుండి 17 వరకు అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందని, ప్రతి బుధవారం పిల్లలకు బిర్యానీ, కోడిగుడ్లు అందజేస్తారని వెల్లడించారు. పిల్లల ఆరోగ్యానికి అంగన్వాడీ సేవలు ఎంతో ముఖ్యమని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం. రమాదేవి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా నాయకులు పాల్గొన్నారు. మండల సుజాత పిల్లలకు ఉచితంగా పలకలు పంపిణీ చేశారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### పాఠశాలలో ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశం

### ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్



**మరిపెడ ప్రజా దర్బార్ జూన్ 12:-** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశాన్ని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగలోత్ అర్జున్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో విధ్యార్థులు కనబరిచిన ప్రతిభ గురించి చర్చించడం జరిగింది.నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పాఠశాలలో మామిడి తోరణాలతో అలంకరించి విద్యార్థులకు స్వాగతం తెలిపారు.ఈ నెల 6వ తేది నుండి జరిగిన బడిబాట పై సమీక్ష నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతారాంపురం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామచంద్రు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని,మంచి విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయడం జరిగుతుందని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.సునీల్ కుమార్,జి.మంగీలాల్, లింగాల మహేష్ గౌడ్,కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సందీప్ కుమార్,సారిక,సిఆర్పీ జానకిరాములు,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేసిన మిల్స్ కాలనీ పోలీసులు






**ప్రజాధర్బార్ (వరంగల్ క్రైమ్) జూన్ 12:** కొత్త విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని వరంగల్‌లోని మిల్స్ కాలనీ పోలీసులు విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు. మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ బి.రమేష్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. కరీమాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఇన్‌స్పెక్టర్ రమేష్ విద్యార్థులకు స్వయంగా నోట్‌బుక్స్,పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పోలీసు సిబ్బంది షంభునిపేటలోని ఉన్నత పాఠశాల, శివనగర్‌లోని ఉన్నత పాఠశాలలో, మధ్య కోట లోని ఆరెల్లి బుచ్చయ్య పాఠశాలల విద్యార్థులకు కూడా నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం నాలుగు పాఠశాలల్లో 200 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్సై లు శ్రీకాంత్, సురేష్ తో పాటు ఇతర పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోలీసు శాఖ విద్యార్థుల సంక్షేమం పట్ల చూపుతున్న శ్రద్ధకు ఈ కార్యక్రమం నిదర్శనం.

# సుబేదారి, హనుమకొండ సీఐల సాయిబాబా ఆలయ సందర్శన





**ప్రజాధర్బార్(హన్మకొండ) జూన్ 12:** సుబేదారి మరియు హనుమకొండ పోలీస్ స్టేషన్లలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐలు ఎం.రంజిత్ కుమార్, ఎం.శివకుమార్ గురువారం సాయిబాబా మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు వెయ్యిగండ్ల రమేష్, నిమ్మల శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించారు. పూజారులు కిషోర్ శర్మ, మణిశర్మ, చందు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం చైర్మన్ వారికి బాబా శేషవస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. మందిర పీఆర్వో నిమ్మల శ్రీనివాస్ ఆలయంలో జరిగే సేవా కార్యక్రమాలను వివరించారు.


ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
FRIDAY, 13 JUNE 2025

# అనుమతులు లేని పాఠశాలను మూసివేయాలి

## తోక పేర్లతో నడుస్తున్న పాఠశాల చర్యలు తీసుకోవాలి

## జిల్లా అధికారులు ప్రైవేటు ప్రైవేటు పాఠశాలలపై కఠినంగా చర్యలు తీసుకొని

## బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకుడు డి శేఖర్



**జూన్ 11 ప్రజా దర్బార్ పెద్దకొత్తపల్లి...కొల్లాపూర్...న్యూస్...1**

నాగర్ కర్నూల్ జిల్లా మరియు కొల్లాపూర్ లో అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలి, తోక పేర్లతో నడిపిస్తున్న పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి బి ఆర్ ఎస్ వి కొల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ ఇమ్మానుయేలుకి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ వి జిల్లా నాయకుడు దార శేఖర్ మాట్లాడుతూ అనుమతి లేకుండా నడుపుతున్న ప్రవేట్ పాఠశాలలను మూసివేయాలని మరియు తోక పేర్లతో నడిపిస్తున్న పాఠశాలల పైనచర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ప్రీ ప్రైమరీ పేర్లతో ఆకర్షణీయమైన పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాదిగా ఫీజులు వసూలు చేయడమే లక్ష్యంగా ప్రవేట్ పాఠశాలలు చర్యలకు పాల్పడుతున్నాయని వారు అన్నారు. ప్రవేట్ పాఠశాల యజమాన్యాలకు కనీస భయం లేకుండా విద్యా వ్యాపారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు సీబీఎస్ఈ, కర్కుల్యలం ఒలంపియాడ్, వరల్డ్, ఇంటర్నేషనల్ రకరకాల పేర్లతో పాఠశాలలకు తోకలు కలుపుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నాయని వాటిపైన జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టగొడుగుల్లా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వందలాదిగా ప్రైవేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని మరియు ఇష్టారాజ్యంగా ప్రమోషన్స్ చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు నడుపుతూ విద్యార్థులకు సర్టిఫికెట్లు వేరే పాఠశాల నుండి ఇస్తూ విద్యార్థుల జీవితాలతోచెలగాటమాడుతున్నారు కనీస నిబంధనలు పాటించకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు, పాఠశాల భవనాలు పూర్తిస్థాయిలో కన్స్ట్రక్షన్ కాకుండా క్లాసులు ప్రారంభిస్తున్నారు,ప్రమాదశాత్తు విద్యార్థులకు ఏదైనా జరిగితే ఎవరు తల్లిదండ్రులకు విద్యార్థులకు సమాధానం చెప్తారు? జిల్లా విద్యాధికారులు కూడా పర్మిషన్ ఇచ్చే ముందు పూర్తిస్థాయిలో పాఠశాలకు పనులు అయ్యాయా లేదా ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠశాల నిర్మాణం జరిగిందా అనేదాన్ని చూసి గుర్తింపు ఇవ్వాలని వారు కోరారు.అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో కార్పొరేట్ ఫీజులు నియంత్రాన్ని అరికట్టాలని, పుస్తకాలు పేరిట వ్యాపారాన్ని జిల్లా విద్యాధికారులు వ్యాపారం చేసే వ్యక్తుల పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల నాయకులు మహమ్మద్ సోహెల్. మాసుం బాబా. శివ. జయరాం. శ్రీమాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, నూతన బ్యాంకు రుణాలు అందించాలి

## అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాజేశ్వర్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) (తొర్రూరు) జూన్ 12 (ప్రజాదర్బార్):**

వర్షాకాలం సాగు చేస్తున్న రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు సరిపడా పంటలు ఉన్నారు సకాలంలో అందించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) మహబూబాబాద్ జిల్లా నాయకులు కే రాజశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు లోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ ప్రథమ మహాసభ ఊడుగుల రాములు అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫల



మైనారని ఆరోపించారు. అర్హులైన రైతులం దరికీ నేటికీ రుణమాఫీ వర్తింప చేయలేదని లక్షలాదిమందికి రైతు భరోసా అందించడం లేదని ఆరోపించారు. స్కేల ఫైనాన్స్ నిబంధన ప్రకారం రైతులకు పంట రుణాలను బ్యాంకుల నుండి ఇప్పించడంలో ప్రభుత్వాలకు అధికారులకు చిత్తశుద్ధి కరువైందని అన్నారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చెప్తానని చెప్పిన మోడీ సర్కార్ ఆ మాట తప్పిందని అన్నారు వ్యవసాయ మార్కెట్లను రద్దు చేయడానికి నూతన ముసాయిదాన్ని తీసుకొచ్చారని దానిని దేశ ప్రజలు రైతాంగం తిరస్కరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోడు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి రైతాంగం పై పెట్టిన అక్రమ కేసులను వేషరతుగా ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**రైతు సంఘం తొర్రూరు డివిజన్ కమిటీ ఎన్నిక..**

నూతన కార్యవర్గం 11 మందితో ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకోగా డివిజన్ అధ్యక్షుడిగా ఊడుగుల రాములు, ఉపాధ్యక్షులుగా గజ్జి యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా జక్కుల యాకయ్య, సహాయ కార్యదర్శిగా కొమ్మనబోయిన వెంకన్న, కోశాధికారిగా కావట్టి రమేష్, కార్యవర్గ సభ్యులుగా గద్దల వెంకటయ్య, సెగం గం పెద్ద యాకయ్య, ఏదురి భిక్షం, దొడ్ల కేశవులు, పల్లెల పాపారావులు ఎన్నికైనారు. మహాసభ అనంతరం రైతాంగ సమస్యలపై పలు తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

# క్రీడాకారులను ప్రోత్సహించడం మన నైతిక బాధ్యత

## కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

## క్రీడాకారుడు అథ్లెట్ రాయుడును అభినందించిన మాజీ జెడ్పీటీసీ



**కొత్తూరు, జూన్ 12 (ప్రజా దర్బార్):**

క్రీడాకారులను ప్రోత్సహించడం మన నైతిక బాధ్యత అని అందుకు ప్రతి ఒక్కరూ వారికి తమ వంతుగా వారికి ప్రోత్సాహాన్ని అందిస్తే క్రీడలలో రాణించి కీర్తి కిరీటాన్ని ఎగరవేసి మన దేశానికే ఉత్తమ క్రీడాకారులుగా రూపొందుతారని కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. గురువారం నందిగామ మండలంలోని మేకగూడ గ్రామానికి చెందిన రాయుడు తెలంగాణ మారథోన్ 5కే రన్ పోటీలలో పాల్గొని సిల్వర్ మేడం సాధించినందుకు గాను ఆమె క్రీడాకారుడు పసుపుల రాయుడు ని అభినందించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారనీ అన్నారు. గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం గొప్ప విషయమని రాయుడును స్ఫూర్తిగా తీసుకొని ఎంతో మంది క్రీడాకారులు ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ప్రతి క్రీడాకారుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందనీ అందుకుగాను క్రీడాకారులు, క్రీడలలో ఉత్తమంగా రాణించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అమే సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రీడల కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తూ క్రీడలలో ఆసక్తి చూపే యువత కోసం ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వం నుంచి క్రీడల కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తుందని ఆమె వివరించారు. యువత క్రీడలలో రాణించి దేశానికి, రాష్ట్రానికి, పుట్టిన గ్రామానికి తల్లి,దండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె సూచించారు.5కే మారథాన్ రన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన పసుపుల రాయుడు క్రీడలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

## పత్తేపురం ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో

# సమగ్ర విచారణ జరిపి అర్హులకు అందజేయాలి



## పత్తేపురం ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో ఎస్సీలపైనే ఎందుకింత వివక్షత...?

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వెంకన్న, గ్రామ కాంగ్రెస్ యువజన నాయకులు యాకయ్య

## డిఎల్పిఓ, తొర్రూరు ఇన్చార్జి ఎంపీడీవో రావుల పుల్లారావుకు పత్తేపురం ప్రజల వినతి

## పత్తేపురం ఇండ్లులేని నిరుపేదల ఆవేదన ఆరోపణ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కొమ్మనబోయిన యాకయ్య) (తొర్రూరు) జూన్ 12 (ప్రజాదర్బార్):**

మన ప్రజా ప్రభుత్వంలో కూడా పత్తేపురం గ్రామ ఇండ్ల మంజూరీ విషయంలో నిరుపేదలైన ఎస్సీలపైనే ఎందుకు...? ఇంత వివక్షత అని ఎస్సీలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకపోవడం ఏంటని...? పత్తేపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపి అనర్హులకు మంజూరు చేసిన కొందరి ఇండ్లను రద్దుచేసి ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని పత్తేపురం గ్రామ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గూడెల్లి వెంకన్న, గ్రామ కాంగ్రెస్ యువజన నాయకుడు గూడెల్లి యాకయ్య లు డిమాండ్ చేశారు. గురువారం డీఎల్పిఒ, (తొర్రూరు ఇన్చార్జి ఎంపీడీవో) రావుల పుల్లారావు పత్తి పురం గ్రామానికి రాగా ఇండ్లు లేని నిరుపేదలు ఆందోళన చేసి అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గూడేల్లి వెంకన్న, గూడెల్లి యాకయ్య లు మాట్లాడుతూ గ్రామంలో 24 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో బుధవారం రోజు నలుగురికి ముగ్గులు కూడా పోయడం జరిగిందని.... పత్తేపురం గ్రామ ఇండ్లులేని నిరుపేద ఎస్సీలు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు కారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో ఎస్సీలపై ఎందుకు ఇంత వివక్షత అని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. ఇప్పటికైనా పత్తేపురం గ్రామ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో సమగ్ర విచారణ జరిపి అనర్హులైన వారి ఇండ్లను రద్దుచేసి అర్హులైన ఇండ్లు లేని నిరుపేద ఎస్సీలకు మంజూరు చేయాలని అధికారులను ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల ఇల్లు లేని నిరుపేద ఎస్సీ లత కలిసి ఆందోళన పోరాటాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడెల్లి సోమనరసమ్మ, ఆరెపు వెంకటమ్మ, గూడెల్లి దుర్గమ్మ, గూడెల్లి అశోక్, వెంకన్న తదితర ఇండ్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం





**నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 12,ప్రజాదర్బార్:**


పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంఈఓ దేవిసింగ్ అన్నారు. గురువారం పిట్లం మండల కేంద్రంలోని 7వ అంగన్ వాడి కేంద్రంలో అమ్మ మాట– అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఎగ్ బిర్యాని వంట చేశారు. అంగన్ వాడి కేంద్రం వద్ద టీచర్ ప్రవీణ అందంగా ముగ్గులు వేశారు. అలాగే అంగన్ వాడి కేంద్రాన్ని మామిడి ఆకులతో సర్వ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ దేవి సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా అంగన్ వాడి కేంద్రంలో సరస్వతి చిత్రపటం వద్ద ఎంఈఓ పూజ చేసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తర్వాత మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ, బాలింతలు ఉద్దేశించి మాట్లాడారు ప్రతి ఒక్కరూ సరైన సమయంలో భోజనం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ తో వంట చేసి పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధన అందుతుందన్నారు.తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ప్రీస్కూల్ చిన్నారులు,గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఎగ్ బిర్యానీ ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు ప్రవీణ,ఆయా స్వరూప, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేయిట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలి

## టీ.ఎస్.జే.యూ (ఎన్.యూ.జే.ఐ) వినతి

## 50% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో



**భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి జూన్12.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్ట్ ల పిల్లలకు 50%శాతం రాయితీ కల్పించాలని గురువారం టీ. ఎస్.జే.యూ. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యూ.జే.ఇండియా) రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ ల ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన డి.ఈ.ఓ రాజేందర్ జిల్లాలోని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించేలా ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జర్నలిస్టుల ఆర్థిక సమస్యలు దృష్టిలో ఉంచుకొని ఫీజు రాయితీ కల్పించిందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ పక్షాన జిల్లా కలెక్టర్ కు,జిల్లా విద్యాశాఖ అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.జే.యూ జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,బొచ్చు భూపాల్,మీడియా ఇంచార్జ్ కారుకూరి సతీష్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు మారపాక చంద్రమౌళి,బొల్లపల్లి. జగన్ గౌడ్ తదితరులు వున్నారు.

## పెగడపల్లిలో సవతి తల్లి దారుణ హత్య: ఆస్తి తగాదాలే కారణం!

**ప్రజాధర్బార్(వరంగల్ క్రైమ్/పెగడపల్లి) జూన్ 12:**

వరంగల్ జిల్లా పెగడపల్లి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. ఆస్తి తగాదాల కారణంగా కన్న కొడుకే సవతి తల్లిని గొడ్డలితో నరికి హత్య చేసిన ఘటన బుధవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెగడపల్లి గ్రామానికి చెందిన చల్లా భూపాల్ రెడ్డి (40) తన సవతి తల్లి చల్లా సరోజన (60), భర్త శ్రీనివాస్ రెడ్డిని ఆస్తి పంపకాల విషయంలో గత కొంతకాలంగా గొడవ పడుతున్నారు. ఈ క్రమంలో నిన్న రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో భూపాల్ రెడ్డి తన సవతి తల్లి సరోజనతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. కోపోద్రిక్తుడైన భూపాల్ రెడ్డి, గొడ్డలితో సరోజనపై దాడి చేసి దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 324/2025 కింద, 103(1) బీ ఎన్ ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ రవికుమార్ తెలిపారు. నిందితుడు భూపాల్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ హత్యకు సంబంధించి మరింత సమాచారం వెలువడాల్సి ఉంది.

# జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:–** ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమానికి హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. గురువారం పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్న వేళ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడి వయసు గల ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో ఉండాలని, ప్రభుత్వ బడులను అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి విద్యార్థిని పాఠశాలలలో చేర్పించాలని, బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా బడిలో చేరిన వారికి అడ్మిషన్ ఫారం అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించాలని, వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించిన కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, మండల విద్యాశాఖ అధికారి సుభాష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థు, మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:–** ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కొరకు చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలులో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్‌లో నమోదు చేసి రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వివిధ రకాల సమస్యలపై వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా వేరు చేయాలని, దరఖాస్తుదారుడికి రసీదు అందించాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించవలసిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి తమ పరిధిలో లేని దరఖాస్తులను పై స్థాయికి పంపించాలని తెలిపారు. రైతులు భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు సమర్పించాలని, భూభారతి చట్టంలోని అంశాలపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ సిడాం పోచయ్య, గిర్దవార్ సాయి, రెవెన్యూ సిబ్బంది, మాజీ ఎం.పి.పి. అరిగెల మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, పుస్తకాల పంపిణీ

**కోదాడ,జూన్12(ప్రజాదర్బార్):** పట్టణములోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల పున ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం చేత అందించే ఉచిత పుస్తకాలు, దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ వంగవీటి రామారావు పాల్గొని మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా పాఠశాల విద్యాభివృద్ధికి గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేసి పాఠశాలను రాష్ట్రస్థాయిలో ది బెస్ట్ స్కూల్ గా నిలపాలని కోరారు. కోదాడ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్ర రావు మాట్లాడుతూ కోదాడ బాయ్స్ హై స్కూల్ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అనేక విద్యా సంబంధ కార్యక్రమాలు నిర్వహించడం జిల్లా స్థాయిలో ది బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా ఎంపిక కావడం అభినంద నీయమని తెలిపారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల






గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాఠశాల ప్రారంభం రోజున నూతన అడ్మిషన్లు చేయడం జరిగింది.

పాఠశాల విద్యాభి వృద్ధిని, ప్రగతిని జిల్లా స్థాయిలో నిలిపిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియ జేసినారు. ఇదే స్ఫూర్తితో రానున్న విద్యా సంవత్సరంలో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, సీనియర్ ఉపాధ్యాయురాలు వి. మీనాక్షి పాఠశాలలో జరిగిన విద్యాసంబంధ కార్యక్రమాలు రిజల్ట్స్, ప్రత్యేక వసతులు, సౌకర్యాల గురించి తెలియ చెప్పడం జరిగింది. అనంతరం ఓపెన్ టాప్ జీప్ పై జిల్లాస్థాయి టాపర్స్ నిలిచిన విద్యార్థులు కరపత్రం ,ఫ్లెక్సీ , ప్లే కార్డ్స్ వాయిస్ రికార్డు, టూ వీలర్స్ బైకులతో పాఠశాల నుండి పట్టణములో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'యశోద'లో ఒకేసారి

# రెండు మోకాలి చిప్పల మార్పిడి సక్సెస్

**ఆధునాతన ఆర్థోపెడిక్ పద్దతుల ద్వారా శస్త్ర చికిత్స విజయవంతం**

**ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రమణ్యం**




**ఖమ్మం ప్రతినిధి, జూన్ 12 (ప్రజాదర్బార్):** హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రి అధునాతనమైన ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో మరో కీలక ఘట్టానికి నాందీ పలికింది. ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన తుమ్మ నాగమణి కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్ (ఓఎ), రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ఎ) లతో బాధపడుతోంది. కనీసం తన పనులు తాను చేసుకోలేని స్థితికి రోగి చేరుకుంది. నిపుణులైన హైదరాబాద్ మలక్ పేట, యశోదా ఆసుపత్రి వైద్యబృందం ద్వారా ఆమెకు రెండు మోకాళ్లకూ ఒకేసారి మోకాలి చిప్పల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి ఓ సరికొత్త జీవితాన్ని ప్రసాదించామని హైదరాబాద్ మలక్ పేట్, యశోదా ఆసుపత్రి ఆర్థోపెడిక్ బృందం, సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రమణ్యం అన్నారు. ఖమ్మం ప్రెస్క్లబ్లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రమణ్యం మాట్లాడుతూ... విస్తృతమైన వైద్య పరీక్షలు, క్లినికల్ మూల్యాంకనం, రేడియాలజికల్ పరిశీలనలలో రోగికి విజయవంతంగా ఎడమ మోకాలి సంపూర్ణ మార్పిడి శస్త్ర చికిత్స (టికెఆర్) చేశామన్నారు. అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులు, క్రమబద్ధమైన శస్త్రచికిత్స తర్వాతి ఫిజియోథెరపీ కారణంగా తుమ్మ నాగమణి పరిస్థితి క్రమక్రమంగా మెరుగయ్యిందన్నారు. ఆమె కేవలం 3 రోజుల్లో పూర్వ స్థితితో పోలిస్తే చాలా మెరుగైన కదలికలతో నడవగలిగే స్థాయికి చేరుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యి పూర్తి స్వాతంత్ర్యంతో తన పనులు తాను చేసుకోగలిగే స్థితిలో ఇంటికి తిరిగి వెళ్లారన్నారు. యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ చిదుర తదితరులున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు

# పంపిణీ చేసిన ఎంఈఓ నాగేశ్వరరావు



**బాన్సువాడ ప్రతినిధి, ప్రజాదర్బార్.** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన ఎంఈఓ పి నాగేశ్వరరావు. గురువారం బాన్సువాడ మండలం నాగరం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను మండల విద్యాశాఖ అధికారి పి నాగేశ్వరరావు ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతొందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. విద్య కోసం ఇంత ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినోద్, ప్రసన్ కుమార్, అబ్దుల్ రజక్, లాల్ సింగ్, ప్రవీణ్, భూమేశ్, హన్మాండ్లు, సతీష్ పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌ను సన్మానించిన

# సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ (13జూన్ ):** కకొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పుష్పలత ని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ తహసీల్దార్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమాజ సేవకులు ఈ సమాజంలో ఎంతో అవసరమని,మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాడానికి తన వంతు కృషి చేస్తానని తెలపారు.

## లోక్ అదాలత్‌ను

# సద్వినియోగం చేసుకోండి

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ పిలుపు**



ప్రజాధర్బార్(వరంగల్ క్రైమ్) జూన్ 12: ఈ నెల 14న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. చిన్నపాటి వివాదాలు, కేసుల విషయంలో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని ఆయన సూచించారు.

"రాజీ మార్గమే రాజమార్గం" అని సీపీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన, వైవాహిక జీవితానికి సంబంధించిన వివాదాలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయవ్యవస్థ అందిస్తున్న ఈ అద్భుత అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సీపీ కోరారు. జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీపడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా రాజీకి అవగాహన కల్పిస్తారని సీపీ వివరించారు. తమ కేసులలో రాజీ కావాలనుకునే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన

# మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణ రెడ్డి

**శాయంపేట, జూన్ 12 ప్రజాదర్బార్:** మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె అజిత్ హుస్సేన్ దంపతుల కుమార్తె, కుమారుడి కర్ణ, దోతి వేదిక కు గురువారం హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి. వీరితో పాటు యూత్ నాయకులు బేరుగు రాకేష్, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, నాయకులు తోకల సమ్మిరెడ్డి కళ్లెపు మురళి, రేగుల మహేందర్, ప్రవీణ్, శ్రావణ్, చంటి తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యాన్ని త్వరగా

# రైస్ మిల్లులకు తరలించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్**



**ఆసిఫాబాద్ ప్రజా దర్బార్:-**
రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, తూకం వేయని ధాన్యాన్ని టార్పాలిన్ కవర్లు కప్పి రక్షించాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ధాన్యం తడిసి నష్టపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు, రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వినోద్, కొనుగోలు కేంద్రం నిర్వహకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పాఠశాలలు..!

**ఉత్సాహంగా హాజరైన విద్యార్థులు**

**ప్రత్యేక ఏర్పాట్లతో స్వాగతం పలికిన ఉపాధ్యాయులు**



**జూలూరుపాడు (ప్రజాదర్బార్) జూన్ 12:**
వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు గురువారం ప్రారంభ మయ్యాయి. నూతనంగా పాఠశాలలకు వస్తున్న విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపకులు నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థిని విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మినరసయ్య మాట్లాడుతూ మొదటి రోజునే విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకములు నోట్పుస్తకములు మరియు స్కూల్ యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని. తరగతి టైం టేబుల్ కూడా వేసుకొని టీచింగ్ క్లాస్ ను రేపటి నుండి ప్రారంభిస్తామని ఒక పక్కన పడిబాట కార్యక్రమం కూడా నిర్వహించుకుంటూ విద్యాబోధన తరగతులను కూడా నిర్వహించడం జరుగుతుందని మొదటి రోజు సుమారుగా 50 మంది విద్యార్థులు బడికిరావటం జరిగిందని అందరికి కూడా పాఠ్య పుస్తకములు పంపిణీ చేయడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కల్వకుర్తి మండల

# నూతన కార్యవర్గం ఎన్నిక

**కల్వకుర్తి ప్రజా దర్బార్ జూన్ 12**
భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కల్వకుర్తి మండలానికి చెందిన పదాధికారులను, కార్యవర్గ సభ్యులను నూతనంగా ఎన్నుకున్నారు. కల్వకుర్తి బిజెపి మండల ఉపాధ్యక్షులుగా-బి. బాలకృష్ణ, పుట్ట మల్లేష్, సోమ సువర్ణ, రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీలుగా బచ్చలకూర శ్రీశైలం, ఎం శ్రీనివాసులు,సెక్రటరీలుగా సైదులు గౌడ్, పి లింగారెడ్డి, పి స్వరూప, ఎం శ్రీలత, కోశాధికారి గా రాఘవేంద్ర చారితో పాటుగా కార్యవర్గ సభ్యులుగా 34 మంది ఎన్నిక అయినట్లు కల్వకుర్తి మండల బిజెపి సంస్థగత ఎన్నికల అధికారి మొగిలి దుర్గా ప్రసాద్ తెలిపారు. బిజెపి మండల కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, పట్టణ బిజెపిఅధ్యక్షులు గన్నోజు బాబీ దేవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, నాయకులు బండెల రామచంద్ర రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, కల్వకుర్తి సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, బిజెపి మాజీ మండల అధ్యక్షులుసురేందర్ గౌడ్, కల్వకుర్తి మాజీ పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# తపాస్ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార రథయాత్ర

**ప్రభుత్వ బడుల పరిరక్షణే లక్ష్యంగా**
**తపస్ బడిబాట కార్యక్రమం**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 12,ప్రజా దర్బార్:**
ప్రభుత్వ బడుల పరిరక్షణే లక్ష్యంగా తపాస్ నిర్వహించే ప్రచార యాత్ర జిల్లాలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. మరికల్ మండల విద్యాధికారి మనోరంజన,కాంప్లెక్స్ జిహెచ్ ఎం నాగరత్నమ్మ ప్రచార రథం ద్వారా బడిబాట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృషిని అభినందించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభమైన తపస్ బడిబాట ప్రచార రథం గురువారం 3వరోజు అప్పంపల్లి గ్రామం మీదుగా మరికల్ కు చేరుకుంది. మండల కేంద్రంలో ఉపాధ్యాయులు బడిబాట రథానికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మండల విద్యాధికారి మనో రంజని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యమున్న ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వం అన్ని రకాల మౌలిక సదుపాయాలు,మంచి భోజనం వసతి కల్పించింది. అలాగే ఉచిత పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్,నోటు పుస్తకాలు పంపిణీ చేస్తుందన్నారు. అనంతరం కాంప్లెక్స్ జిహెచ్ఎం నాగరత్నం మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల దశలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్,జాలి ఫోనిక్స్ ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన ఉంటుందని, ఉన్నత పాఠశాల పీఎం శ్రీ కి ఎంపికైందున పాఠశాలలో కంప్యూటర్ ,ల్యాబ్ సైన్స్, ల్యాబ్ గ్రంథాలయం,ఆట వస్తువులు,సంగీత పరికరాలు మొదలైనవి మంజూరు అయ్యాయని మండలంలోని ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరఫున బడిబాట ప్రచార రథాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కృషి చేస్తున్నందుకు తపాస్ నారాయణపేట జిల్లా శాఖను అభినందించారు. ప్రచారరథం మాద్వార్,పల్లెగడ్డ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు సురేష్ కుమార్,ప్రధాన కార్యదర్శి శివశంకర్, సీనియర్ సభ్యులు శీల్ప సురేష్, రమేష్, చంద్రశేఖర్, అనిత, నటరాజ్, రంజిత్ ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## పూజారుల అతిథి గృహ సముదాయ

# భవనం ప్రారంభించిన మంత్రి సీతక్క

**ఎస్ ఎస్ తాడ్వాయి/ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (ప్రజాదర్బార్):**
ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారంలో ఒక కోటి 98 లక్షల తో నిర్మించిన సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం పూజారుల అతిథి గృహ సముదాయ భవనం ను గురువారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని, ఈ నేపథ్యంలో పూజారుల సౌకర్యార్థం 1.90 కోట్లతో





విశ్రాంతి భవనం నిర్మాణం చేపట్టడం ఎంతో గర్వకారణమని తెలిపారు. పూజారుల సేవలు అమూల్యమని పేర్కొన్నారు.
అంతకుముందు మంత్రి సీతక్క శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ మేడారం యం. వీరస్వామి, ఓ ఎస్ డి రవీందర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, పరిశీలకులు ఎన్ కవిత, పూజార్లు, మునీందర్, మహేశ్,నితిన్,కిష్టయ్య,కాకా వెంకటేశ్వర్లు,కాకా కిరణ్, కాక సారయ్య, దెబ్బకట్ల గోవర్ధన్, బోజా రావు, క్రాంతి సూపర్డెంట్, దేవస్థాన సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ**



ప్రజాదర్బార్, కరీంనగర్ బ్యూరో:
అన్ని సౌకర్యాలతో ఇంటికి సమీపంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్న రీతిలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. డెడ్ ఎడ్, ఒలంపియాడ్, కంప్యూటర్ వంటి విభిన్న రంగాల్లో, క్రీడా పోటీల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ఉచితంగా ఇస్తూ పైసా ఖర్చు లేకుండా చదువుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా తల్లి దండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యా యులకు సూచించారు. అనంతరం పాఠశా లలోని కంప్యూటర్ గదిని పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు బి.పద్మ పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ విద్యారులకు జాతీయ స్థాయి

# ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు, బహుమతులు




**ప్రజాదర్బార్, కరీంనగర్:**
విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించాలని వాటిలో పాల్గొనింపేలా ఆసక్తి కనబర్చాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు వివిధ జాతీయ స్థాయి ఒంలపియాడ్లలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చని, వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సహించాలని తద్వారా వారు పలు విషయాల పట్ల పట్టు సాధించగలుగుతారని సమాజంలో ఉత్తమమైన స్థానాన్ని కైవసం చేసుకుంటారని తెలుపుతూ ఉపాధ్యాయులు భోదిస్తున్న వివిధ అంశాలను సమగ్రంగా విశ్లేషించి పట్టు సాదించే దిశగా పయనించాలన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలో విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తున్నామని విధిగా వారు వాటిలో పాల్గొంటూ ఘనవిజయాలను నమోదు చేస్తున్నారని తెలిపారు. ఇటీవలకాలంలో పలు పోటీ పరీక్షల వారు నిర్వహించిన పలు జాతీయ స్థాయి ఒలంపియాడ్లలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఘన విజయాలను నమోదు చేశారని హర్షం వక్తం చేశారు. రసజ్ఞ, 9వ తరగతి ఇంగ్లీష్ ఒలంపియాడ్లో బంగారు పతకం, హేమంత్ జాదవ్, 10వ తరగతి, కంప్యూటర్ ఒలంపియాడ్లో బంగారు పతకం, ఎ. శ్రీయాన్ రెడ్డి, 4వ తరగతి, యు. సాత్రివ్, 6వ తరగతి, ఇ. లిఖిత్ కుమార్, 8వ తరగతి, పి. నమస్విత, 10వ తరగతి, హింది ఒలంపియాడ్ లో బంగారు పతకాలు, హవీష్ రెడ్డి, 6వ తరగతి, యం. శివేన్ రెడ్డి, 8వ తరగతి, సోషల్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు, ఎ. యశ్ చంద్ర, 9వ తరగతి, సోషల్ ఒలంపియాడ్ స్టేట్ టాపర్, బి. తనమయి, 7వ తరగతి, నేషనల్ ఎస్సే ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్, ముగ్గా హాసిని, 10వ తరగతి, ఇంటర్నేషనల్ డ్రాయింగ్ ఒలంపియాడ్ లో స్టేట్ ర్యాంక్ ఎ. శ్రీయాన్ రెడ్డి, 4వ తరగతి, సోషల్ ఒలంపియాడ్లో స్టేట్ ర్యాంక్ లు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతో ఆర్థిక అసమానతలు దూరం

**విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి**

**ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాటలో భాగంగా సిరిసిల్లలో విద్యార్థులకు యునిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల, జూన్ – 12, ప్రజాదర్బార్ ప్రతినిది:**
విద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలు దూరమవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యునిఫామ్స్, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 720 మంది విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు,యునిఫామ్స్ ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజనీర్, లాయర్ ఇతర ఉన్నత ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగమే లక్ష్యంగా చదవాలని వాటిని సాధించాలని ఆకాంక్షించారు. దీంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చుకునే అవకాశం వస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి పుస్తకాలలోని ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిగే పాటలకు సంబంధించి అంశాలను స్కూలుకు రాకముందే చదివి వెళ్లాలని, దీంతో ప్రతి అంశంపై సమగ్ర అవగాహన వస్తుందని తెలిపారు. పాఠ్యాంశాలలో అనుమానాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ పాఠశాలలోని విద్యార్థులకు అన్ అకాడమీ ద్వారా ఐఐటి, నీట్ తదితర పోటీ పరీక్షలపై శిక్షణ అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పేరెంట్ టీచర్ మీటింగ్లో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే ఎంఈఓ, డీఈఓ ఇతర అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో భోజనం తయారు చేసే విభాగంలో కట్టెల పొయ్యిని వెంటనే తొలగించాలని సిలిండర్లపై సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఫిట్నెస్ లేని పాఠశాల బస్సులను తనిఖీ చేసి

# కేసులు బుక్ చేసిన జిల్లా రవాణా శాఖ అధికారులు

**రాజన్న సిరిసిల్ల, జూన్ 12, ప్రజాదర్బార్ ప్రతినిది:**
గురువారం ఉదయం ఎనిమిది గంటల నుండి మండలాల వారీగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన జిల్లా వాహన తనిఖీ అధికారులు. జిల్లాలో నాలుగు ఫిట్నెస్ లేని పాఠశాల వాహనాలను సీజ్ చేసినట్టు జిల్లా రవాణా శాఖ



అధికారి లక్ష్మణ్ తెలిపారు. ఇల్లంతకుంట మండలంలో ఒక పాఠశాల బస్సు. ముస్తాబాద్ మండలంలో ఒక పాఠశాల బస్సు. వేములవాడ మండల పరిధిలో రెండు బస్సులకు కేసులు రాశామని తెలిపారు. ఇందులో రవాణా శాఖ సిబ్బంది మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్,సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి రజినీ దేవి, మరియు రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుళ్లు ప్రశాంత్, రమ్య, సౌమ్య, హెూంగార్డు ఎల్లయ్య, పాల్గొన్నట్టు జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ తెలిపారు జిల్లాలో ఫిట్నెస్ లేని వాహనాలు తిరిగితే పట్టుకొని సీజ్ చేస్తామని పాఠశాల వాహనాల బస్సు యాజమానులకు తెలిపామని తెలియజేశారు.







# పిఎస్ గాంధీనగర్ పెద్దకర్పాములలో పాఠశాల ప్రారంభం

**ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కే శ్రీనివాస్ రెడ్డి**

**ప్రధానోపాధ్యాయులు కాజా జియావుద్దీన్**

**జూన్ 12 ప్రజా దర్బార్ పెద్దకొత్తపల్లి:**
పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని పెద్దకర్పాముల గ్రామంలో మూతబడి నటువంటి పిఎస్ గాంధీనగర్ పెద్దకర్పా





ముల పాఠశాలను ఈరోజు మండల విద్యాధికారి కే శ్రీనివాస్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాజా జియావుద్దీన్ పున ప్రారంభం ఈ పాఠశాలకు వులుపాల సాయి ప్రకాష్ రెడ్డిని పిఎస్ పెద్ద కార్పాముల పాఠశాల నుండి డిప్యూటేషన్ పై పంపి, 25 మంది విద్యార్థులతో ఈరోజు పున ప్రారంభించి గౌరవ మండల విద్యాధికారి చేత మొదటి అడ్మిషన్ ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా గౌరవ మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి విద్యార్థులను తప్పకుండా రెగ్యులర్గా ఈ పాఠశాలకు పంపించాలని ఇక్కడ ఉచిత దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్స్ ఉచిత మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సాయి ప్రకాష్ రెడ్డి ని ఎంఈఓ కాంప్లెక్స్ హెచ్ఎం అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఆర్పిలు మురళి, ఈశ్వర్, రాములు యాదవ్, అంగన్వాడీ టీచర్లు, అలివేల, మంజుల, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# మైనింగ్ విద్యార్థులకు

# పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనింగ్

**ప్రజాదర్బార్, మానకొండూరు, ఆర్ సి :**
ఉస్మానియా యూనివర్సిటీ బీటెక్ కాలేజీలోని మైనింగ్ డిపార్ట్మెంట్ విద్యార్థులకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి %×జ×% రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతి, ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్లు చల్లా శ్రీధర్ రెడ్డి, సాయిబాబు హాజరయ్యారు. ప్రొఫెసర్ గోళ్ళ రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కుతాడి తిరుపతి విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకొని, సరైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు.

చల్లా శ్రీధర్ రెడ్డి జీవితాన్ని రీస్టార్ట్ చేసుకొని, చెడు అలవాట్లను వదిలి, కొత్త అన్వేషణలతో జీవితంలో గొప్ప స్థానాన్ని సంపాదించుకోవాలని ఉద్బోధించారు. సాయిబాబు కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ద్వారా ఉద్యోగాలు సులభంగా సాధించవచ్చని తెలిపారు. IIIE నేషనల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఏ.వి.వి. ప్రసాద్ రాజు మాట్లాడుతూ మైనింగ్ విద్యార్థులు పరిశ్రమలో మంచి ఉద్యోగాలు పొందడానికి అవసరమైన శిక్షణను ఎప్పుడూ అందిస్తుందని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్య క్రమాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ చాప్టర్ ప్రెసిడెంట్ ప్రభాకర్, IIIE నేషనల్ కౌన్సిల్ మెంబర్ భాస్కర్ కూడా పాల్గొని విద్యార్థులకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొని IIIE సభ్యులను, ఇంపాక్ట్ సభ్యులను సన్మానించారు.




## ఆర్టీఏ అధికారుల విస్తృతంగా తనిఖీలు

**ఫిట్ నెస్ లేని వాహనాలు సీజ్..జరిమానాలు**



**ప్రజాదర్బార్/ తిమ్మాపూర్:**
కరీంనగర్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా గురువారం ఆర్టీఏ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇట్టి తనిఖీల్లో భాగంగా పలు ఫిట్ నెస్ లేని వాహనాలుగా గుర్తించారు. అందులో నాలుగు స్కూల్ బస్సులను సీజ్ చేసినట్లు, మరికొన్ని వాహనాలకు జరిమానా విధించనున్నట్లు డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి తెలిపారు. ఈ తనిఖీల్లో డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తితో పాటు ఎంవీఐలు,ఏఎంవీఐలు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాం భూపాల్



**నిజామాబాద్ జూన్ 12 ప్రజా దర్బార్ ప్రతినిధి:**
జిల్లాకు చెందిన బీసీ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన రాం భూపాల్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియమించడం జరిగింది. ఈ మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. సి వేణు గోపాల్ ప్రకటనలో తెలిపారు.
ఈ నియామకాలు వెంటనే అమలు లోకి వస్తాయని తెలిపారు. మొత్తం 69 మంది ప్రధాన కార్యదర్శులను నియమించగా అందులో జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు రాం భూపాల్ కు చోటుదక్కడం విశేషం. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పెట్ కు చెందిన రాం భూపాల్ 1991 నుంచి 95 వరకు సిటీ, ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా, 1997 లో ఎన్ ఎస్ యు ఐ సిటీ ప్రధాన కార్యదర్శిగా, 2002 లో జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2005 లో స్టేట్ ఎన్ ఎస్ మిస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా, 2009 లో యూత్ కాంగ్రెస్ లో, 2012లో యూత్ కాంగ్రెస్ ఆమ్ ఆమ్ ఆద్మీ స్టేట్ కోఆర్డినేటర్ గా, 2014 లో బీసీ సెల్ కోఆర్డినేటర్ గా, 2017 లో పి సి సి స్టేట్ సెక్రటరీగా పని చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధిష్టానం టిపిసిసి అద్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హం దాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని, పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన

**వాహనదారులకు జరిమానా**

**ప్రజాధర్బార్(వరంగల్ క్రైమ్),జూన్ 12:**
వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం జరిమానా విధించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడ్డ ఏడుగురు వాహనదారులకు ఒక్కొక్కరికి 3,000/- రూపాయల చొప్పున జరిమానా విధించబడింది. అదేవిధంగా, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 26 మందికి మొత్తం 25,600/- రూపాయల జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. రామకృష్ణ తెలిపారు.

## మూతబడ్డ పాఠశాల

# పున ప్రారంభం

**మండల విద్యాధికారి కే శ్రీనివాస్ రెడ్డి**

**ప్రధానోపాధ్యాయులు కాజా జియావుద్దీన్**

**జూన్ 12 ప్రజా దర్బార్ పెద్దకొత్తపల్లి**
పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని పెద్ద కార్పముల గ్రామంలో మూతబడిన పాఠశాల పునప్రారంభం గత రెండు విద్యా సంవత్సరాలుగా మూతబడినటువంటి ps గాంధీనగర్ పెద్దకర్పాముల పాఠశాలను ఈరోజు మండల విద్యాధికారి మండల విద్యాధికారి కే శ్రీనివాస్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాజా జియావుద్దీన్ పున ప్రారంభించడం జరిగింది ఈ పాఠశాలకు వులుపాల సాయి ప్రకాష్ రెడ్డిని పిఎస్ పెద్ద కార్పాముల పాఠశాల నుండి డిప్యూటేషన్ పై పంపి 25 మంది విద్యార్థులతో ఈరోజు పున ప్రారంభించి గౌరవ మండల విద్యాధికారి చేత మొదటి అడ్మిషన్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి విద్యార్థులను తప్పకుండా రెగ్యులర్గా ఈ పాఠశాలకు పంపించాలని ఇక్కడ ఉచిత దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్స్ ఉచిత మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి ప్రకాష్ రెడ్డి ని ఎంఈఓ కాంప్లెక్స్ హెచ్ఎం అభినందించడం జరిగింది



## విద్యార్థులకు పుస్తకాలు, ఏకారుప

# దుస్తులు పంపిణీ చేసిన ఎంఈఓ నాగేశ్వరరావు



**బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్.**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన ఎంఈఓ పి నాగేశ్వరరావు. గురువారం బాన్సువాడ మండలం నాగరం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను మండల విద్యాశాఖ అధికారి పి నాగేశ్వరరావు ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతొందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. విద్య కోసం ఇంత ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినోద్, ప్రసన్ కుమార్, అబ్దుల్ రజక్, లాల్ సింగ్, ప్రవీణ్, భూమేశ్, హన్మాండ్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు

# కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం**

**భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఆకునూరి సతీష్ చారి**

**మహాదేవపూర్. ప్రతినిధి ,జూన్ 12: ప్రజాదర్బార్,**

విశ్వబ్రాహ్మణ ,విశ్వకర్మలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్యసంఘం జిల్లా అధ్యక్షులు ఆకునూరి సతీష్ చారి ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చి విశ్వ బ్రాహ్మణులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కుల వృత్తులు రోజు రోజుకు నిరాధరణకు గురి కావడంతో విశ్వకర్మలు దిక్కు తోచని స్థితిలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

కుల వృత్తుల లేక బ్రతుకులు భారమై కుటుంబాలను నెట్టుకొస్తున్న విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకొని యాభై సంవత్సరాలు నిండినవారికి రూ5 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. . నియోజకవర్గ కేంద్రంలో 20ఎకరాల స్థలం కేటాయించి, వృత్తి శిక్షణ, వృత్తి చేసుకోవడానికి చిన్నతరహా పరిశ్రమల రూపంలో పంచవృత్తులు ఒకే చోటనిర్వహించుకోవడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ కార్యాలయాలల్లో నిర్వహించే కార్పెంటరీ పనులను గుత్తే దారులకు కాకుండా విశ్వబ్రాహ్మణులకే అప్పగించాలని కోరారు. విశ్వబ్రాహ్మ ణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారా నికి త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి వివరించ నున్నట్లు ఆయన తెలిపారు.

## బస్సు డ్రైవర్లు నిబంధనలు

# కచ్చితంగా పాటించాలి

**ఎంవీఐ షేక్ జిలాని**

**కోదాడ,జూన్12(ప్రజాదర్బార్):**

బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని అన్నారు.గురువారం పాఠశాల బస్సు డ్రైవర్లతో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థులతో వెళ్లే వాహనాలలో సహాయకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.కోదాడ పరిధిలో 220 కి పైగా స్కూలు మరియు కాలేజీ బస్సులు ఉన్నాయి.అందులో ఇప్పటి వరకు 95% వాహన సామర్థ్య పరీక్షలు పూర్తి కాగా మిగిలిన బస్సులు కూడా తొందరగా వాహన సామర్థ్య పరీక్షలు చేపించాలని తెలిపారు.స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించాలని పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను ఆపాలి.డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయకూడదు. పిల్లలను గమ్య స్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలి.బస్సు డ్రైవర్లు మద్యం సేవించినా,డ్రైవింగ్ లో సెల్ ఫోన్ లు ఉపయోగించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోబడును.బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఫైర్ సిలిండర్ ను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. బస్సులో సీటు కెపాసిటీకి మించి స్కూల్ పిల్లలను ఎక్కించరాదు, ఎక్కించిన యెడల కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు.




## పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు

# ఒక కళ మాత్రమే కాదు, గుర్తింపునకు చిహ్నం

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**యాదాద్రి(భువనగిరి)**
**జోన్ 12 (ప్రజా.దర్బార్)**

పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులు ఒక కళ మాత్రమే కాదని, గుర్తింపుకు చిహ్నం అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి గ్రామం లో ఇక్కత్ చేనేత కార్మికులతో మాట్లాడటమే కాకుండా, పోచంపల్లి టూరిజం టెక్స్టైల్ పార్కులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. అంతేకాక చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ టెక్స్ టైల్ పార్కు సమావేశ మందిరంలో నేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ చేనేత అనేది ఒక కళ అని, ప్రత్యేకించి పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఉత్పత్తులు ప్రపంచ ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30 శాతం అమ్మకాలు పెరిగాయని తెలియడం సంతోషమని అన్నారు. పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులను ఎలా తయారు చేస్తారో తాను స్వయంగా చూసి తెలుసుకున్నానని, గతంలో పోచంపల్లి చీరల పై పుస్తకాల్లో మాత్రమే చదివానని, ఇది తనకు మంచి అనుభవం అని అన్నారు. పోచంపల్లి గ్రామంలో చేనేతలో చాలామంది నిష్ణాతులు ఉన్నారని, ఆఫ్ సిల్క్, కాటన్ వంటి అన్ని రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, భవిష్యత్తులో పోచంపల్లి ఇక్కత్ ఉత్పత్తులకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. అయితే పోచంపల్లి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం తో పాటు, మార్కెటింగ్ తీసుకువచ్చేందుకు అహ్మదాబాద్ లోని ఎన్ ఐ టి, ఐ ఐ టి సహకారంతో స్థానిక నేత కార్మికులు కలిసి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి మార్కెటింగ్, డిజైనింగ్, డయింగ్ అన్ని విషయాల్లో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పోచంపల్లి చేనేత కార్మికులతో మాట్లాడిన అనంతరం ఇక్కత్ ఉత్పత్తులకు మార్కెటింగ్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అంతేకాక నకిలీ ఇక్కత్ సమస్యను కూడా నేత కార్మికులు చెబుతున్నారని, ఈ రెండింటిని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుతం పోచంపల్లి నేత కార్మికులు నేతతోపాటు, ఉత్పత్తి, కలర్, మార్కెటింగ్, డిజైనింగ్ అన్ని వారే చూడడం వల్ల ఇక్కత్ ఉత్పత్తులను విస్తృతి చేసేందుకు అవకాశం లేదని తెలిపారు. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లయితే చేనేత కార్మికులను కాపాడిన వారమవుతామని, ఇక్కత్ చేనేత వారసత్వంగా వస్తున్న ఒక కళ అని అన్నారు. హ్యాండ్లూమ్స్ కూడా హ్యాండీక్రాఫ్ట్ కోవలోకే వస్తాయని, అలాంటి పోచంపల్లి చేనేత ఉత్పత్తులలో భాగంగా దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ అవార్డు పొందిన వారు కూడా పోచంపల్లి గ్రామంలో ఉండటం అభినంద నీయమని అన్నారు. నేత కార్మికులకు ఉన్న సమస్యలు చాలా చిన్నవని, వాటిని సులభంగా పరిష్కరించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికుల కు ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని చెప్పారు. పోచంపల్లి ఇక్కత్ చీరలు తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా, దేశంలోని ప్రతి మూలకు తీసుకువెళ్లవచ్చని, కార్మికులు ఇలాగే పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు . రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ స్థాయి లాంటి వ్యక్తులు పోచంపల్లి ఉత్పత్తులను పరిశీలించేందుకు రావడం రెండవసారి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తూ ఆదుకుంటున్నదని, ముఖ్యంగా త్రిఫ్ట్ స్కీమ్, ఇన్సూరెన్స్ స్కీమ్, రుణమాఫీ, నేతన్న భరోసా, వంటి పథకాల ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే నేత కార్మికుల కోసం ప్రత్యేకించి కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును ప్రతి సంవత్సరం ఇస్తున్నామని, ఇందులో భాగంగా 25 వేల రూపాయల నగదు, శాలువాతో సన్మానిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతలు వివిధ రా ప్రాంతాలలో అభివృద్ధి చెంది ఉన్నాయని, పీతాంబరి చీరలు, ఆర్మూర్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు ప్రసిద్ధి అని తెలిపారు.టెస్కో ద్వారా చేనేత మెటీరియల్ సేకరిస్తున్నా మని, ఈ సంవత్సరం పోచంపల్లి రా మెటీరియల్ ను 6 కోట్ల రూపాయలతో సేకరిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి గ్రామానికి ప్రపంచ సుందరి మణులు రావడం వల్ల పోచంపల్లి ఉత్పత్తుల అమ్మకాల మార్కెటింగ్ 30 శాతం పెరిగిందని, అంతే కాక ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లికి ప్రచారం వచ్చిందని, రాష్ట్ర గవర్నర్ రాకతో పోచంపల్లి మరోసారి ప్రాచుర్యం పొందిందని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కు యాదాద్రి భువనగిరి జిల్లా కు త్రిఫ్ట్ పథకం కింద 90 కోట్ల రూపాయలు ఇచ్చిందని, అలాగే రుణ మాఫీ కింద ఆర్థిక సహాయం ఇవ్వనుందని, నేతన్న భరోసా ,నేతన్న బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గవర్నర్ లాంటి వ్యక్తులు నేతన్నలను ప్రోత్సహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఐఐటి, ఎన్ఐటి ద్వారా మరింత మెరుగైన విధంగా పోచంపల్లి ఉత్పత్తులను పెంపొందించుకునేందుకు అవకాశాలున్నాయని, పోచంపల్లి లో దశాబ్దాల తరబడి చేనేత కార్మికులు ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా కార్మికులు చేనేత చీరల తయారీలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, దీని ద్వారా ప్రతి నెల 15 నుండి 20 వేల వరకు వారు సంపాదిస్తున్నారని, అయితే మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చేనేత కార్మికులు అదనపు ఆదాయాని కై ప్రభుత్వానికి నివేదిస్తున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే మార్కెటింగ్, డిజైనింగ్ వంటివి ఎలా అభివృద్ధి చేయాలో రాష్ట్ర గవర్నర్ సూచనల ను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఉత్పత్తులు బాగున్నాయని, అయితే మార్కెటింగ్ సరిగాలేదని, ఈ సమస్యను పరిష్కరిస్తే నేత కార్మికులు బాగుపడతారని, వ్యవసాయ రంగానికి సహకరించినట్లు గానే చేనేత రంగానికి కూడా ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు.

మరో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్ మాట్లాడుతూ పోచంపల్లి గ్రామం ఇక్కత్ కు మాత్రమే ప్రసిద్ధి కాదని, ఇది నాలుగు రకాల సబ్జెక్టులతో ముడిపడి ఉందని నేత, డయింగ్, కలర్ అన్నిరకాల పరిజ్ఞానం ఉన్న కార్మికులు ఇందులో ఉన్నారని, అయితే వీరి కోసం అదనంగా ఏం చేయగలమో ఆలోచించాల్సిన అవసరం ఉందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని, ఇక్కత్ పరిజ్ఞానాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత గగన అనే నేత కార్మికు రాలు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తాను మగ్గం నేస్తున్నానని, చిన్నప్పుడే తన భర్త చనిపోతే నలుగురు పిల్లల్ని చేనేత పైన ఆధారపడి బ్రతికించు కుంటున్నానని, ప్రభుత్వం త్రిఫ్ట్ పథకాన్ని పెట్టడం బాగుందని అయితే చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గుర్రం హేమలత మాట్లాడుతూ తాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేరి 36 నెలలురెండు వేల రూపాయల చొప్పున చెల్లించామని, రెండు లక్షలు వచ్చాయని, దీని ద్వారా ఇళ్లు నిర్మించుకున్నని, తమకు చాలా సంతోషంగా ఉందని, మళ్ళీ తిరిగి పొదుపు చేస్తామని తెలిపారు. మరో నేత కార్మికురాలు శశికళ మాట్లాడుతూ చేనేత బీమా పథకం వల్ల చేనేత కార్మికులకు న్యాయం చేకూరుతుందని ,తన భర్తకు పక్షవాతం వస్తే తినడానికి కూడా తిండి లేకుండేదని,ఇప్పుడు చేనేత వల్ల భరోసా వచ్చిందని, చేనేత కార్మికులందరికీ జియో ట్యాగింగ్ ఇవ్వాలని కోరారు. తడక రమేష్ మాట్లాడుతూ చేనేత కు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయడం సంతోషమని మార్కెటింగ్ రంగంలో 600 మంది పోచంపల్లి లో ఉన్నారని, వారికి కూడా జియో ట్యాగింగ్ ఇవ్వాలని, వారికి గుర్తింపు ఇవ్వాలని, నకిలీ ఇక్కత్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నకిలీ ని అరికట్టాలని, పోచంపల్లి లో యార్న్ డిపో ఏర్పాటు చేయాలని, కల్యాణలక్ష్మి పథకం కింద ప్రభుత్వం లక్ష పదివేల రూపాయలు ఇస్తున్నదని, దానితోపాటు ,ఒక పోచంపల్లి చీర ,దోతిని ఇస్తే బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరి అనే నేత కార్మికులకు నేతన్న రుణాల కింద 5 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. నేతన్న పొదుపు పథకం కింద యాదాద్రి భువనగిరి జిల్లా మొత్తానికి రెండు కోట్ల పదిహేను లక్షల 25 వేల రూపాయల చెక్కును నేత కార్మికులకు అందజేశారు. అంతకుముందు పార్కులో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ పట్టు వస్త్రాలను రాష్ట్ర గవర్నర్ పరిశీలించడమే కాకుండా, నేత కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను, జీవన విధానాలను, ఇక్కత్ ఉత్పత్తుల తయారీలో వారుఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పి ఆకాంక్ష యాదవ్ వందన సమర్పణ చేయగా, రాష్ట్ర గవర్నర్ ఓ ఎస్ డి భవాని శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు .







## అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి

# సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ ఎస్ పార్టీ విప్,**

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూన్, 12**

అర్హతులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుదారులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన 4.30 లక్షల రూపాయల విలువ గల మూడు ఎల్వోసీ చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్ – బి ప్రాంతానికి చెందిన ఎన్.అర్జున్ కేరాఫ్ విజయ్ కుమార్ (24), 132 – జీడిమెట్ల డివిజన్ వినాయక్ నగర్ కాలనీకి చెందిన చిన్నారి పలివన్ అజీజ్ తండ్రి పలివన్ ఇస్మాయిల్ (3), దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ వార్డుకు చెందిన తిలక్ జ్యోతి తండ్రి టి. అశోక్ (30) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధులను మంజూరు చేయించి లబ్ధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆరోగ్య బాగుకై అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నదీమ్ రాయ్, ఇబ్రహీం బేగ్, అడ్వకేట్ కమలాకర్, మూసా ఖాన్, బోయిని మహేష్, సంధ్యా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, యాదగిరి, జునైద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటలతో రైతుకు మేలు

**వరికి బదులు ఇతర పంటలు సాగు చేయాలి**

**వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త**

**డా. శ్రీధర్ మెట్ట వ్యవసాయ**

**గీసుకొండ ప్రజాదర్బార్ జూన్13:**

వర్షాదారిత ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చే పంటలను రైతులు ఎంపిక చేసుకుంటే రైతులకు మంచి జరుగుతుందని మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ అన్నారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండలంలోనీ బొడ్డు చింతపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వర్షాధార భూముల పరిసరాల్లో ఇన్-సిటు మాయిశ్చర్ కన్జర్వేషన్ పద్ధతులు, పంటల మార్పిడి, వర్షాధారిత పంటల సాగు ద్వారా నీటిని ఆదా చేస్తూ దిగుబడిని పొందవచ్చని సూచించారు. వర్షాధారిత ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం డా. రాజు మాట్లాడుతు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ లక్ష్యాలు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, పంటల నిర్వహణ సాంకేతికతలు నూతన విత్తన రకాలపై రైతులకు అవగాహన కలిగించారు. ఈ పథకాల ప్రయోజనాలు ప్రతి రైతును చేరుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీపై జీలుగు విత్తనాలు ఊకల్ సొసైటీలో అందుబాటులో ఉంచిం దన్నారు. విత్తనము, ఎరువులు, పురుగుమందుల కొనుగోలు రసీదులను రైతులు భద్రపరుచుకోవడం, యూరియా వినియోగాన్ని తగ్గించుకోవడం, జీవ శిలీంద్రాలను సేంద్రియ ఎరువుతో కలిపి దూకిలో వేయడం రైతులు తప్పక చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం లిరైతుల ప్రత్యేక గుర్తింపు సంఖ్యలి నమోదు ప్రక్రియ మండలంలోని అన్ని క్లస్టర్లు జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ యూనిక్ ఐడీ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే అనేక సౌకర్యాలను పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్ , జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ నాగరాణి పాల్గొన్నారు.



# వసంతపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు మృతి, ఇద్దరికి గాయాలు**

**ప్రజాధర్బార్ (వరంగల్ క్రైమ్/గీసుగొండ) జూన్ 12 :**

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వసంతపురం గ్రామ శివార్లలో గురువారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతులు, క్షతగాతులు నలుగురూ వరంగల్‌లోని ఎల్‌బి నగర్‌కు చెందిన యువకులే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సాయంత్రం 4:10 గంటల ప్రాంతంలో టీ ఎస్ 03ఎఫ్ ఎఫ్ 3486 నంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారులో నలుగురు యువకులు సంగెం మండలం కోట వెంకటాపూర్ గ్రామం నుండి వసంతపురం గ్రామం వైపు వెళ్తున్నారు. వసంతపురం గ్రామ శివార్లకు చేరుకునేసరికి కారు వెనుకవైపు ఉన్న ఎడమవైపు టైర్ అకస్మాత్తుగా పేలిపోయింది. టైర్ పేలడంతో నియంత్రణ కోల్పోయిన కారు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు వెనుక సీట్లో కూర్చున్న మహ్మద్ షోయాబుద్దీన్ (17) ఎల్‌బి నగర్, వరంగల్ నివాసి, షేక్ మహమ్మద్ (18) చింతల్, వరంగల్ నివాసి అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

కారు డ్రైవర్ మహ్మద్ సమీర్ పాషా (18) ఎల్‌బి నగర్, వరంగల్ నివాసి, డ్రైవర్ పక్కన కూర్చున్న మహ్మద్ ఇస్మాయిల్ అలీ (22) జాన్‌పాక, గీసుగొండ నివాసి తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

మృతి చెందిన వారి మృతదేహాలను కూడా పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలి ంచారు. ప్రమాదానికి గల కారణాలపై గీసుగొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో ఎల్‌బి నగర్, వరంగల్ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# విద్యార్థుల ఉన్నత చదువులకు ఎల్లప్పుడు సహకరిస్తా

**కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మంకాల శ్రీశైలం**

**కొత్తూరు, జూన్ 12 (ప్రజా దర్బార్):**

విద్యార్థులు చదువులలో ఉన్నతంగా రాణించేం దుకుపై చదువుల కోసం ఎల్లప్పుడు సహకరిస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల శ్రీశైలం బరోసా యిచ్చారు. నందిగామ మండలంలోని చేగూర్ గ్రామంలో పదో తరగతి పరీక్షల్లో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం గురువారం ఘనంగా సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చేగూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు రెడ్డి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు ఎలికట్టే చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీశైలం నగదు బహుమతితో పాటు శాలువతో ప్రత్యేకంగా అభినందించారు.మొదటి, రెండవ, మూడవ స్థానంలో నిలిచిన గునుగుర్తి మంజుల,పల్లవి, మంకాల సుమతి, ఇందు, ఆవుల శివనీల, మీనాక్షి లకు వరుసగా రూ, 10,వేలు, రూ, 7వేల 500, రూ 5 వేల నగదు బహుమతి అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మంకాల శ్రీశైలం మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వారి ఉన్నత చదువులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే హాజరైన ప్రతి విద్యార్థినీ అభినందించి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు ఆవుల శివ, గునుగుర్తి రాజశేఖర్, ప్రైమరీ స్కూల్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు భాగ్య, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ర్యాంకులతో

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు వన్నె

**టీజీ ఈసెట్ 2025 ర్యాంకులు సాధించిన విద్యార్థులను**

**అభినందించిన ప్రిన్సిపల్ డా. బైరీ ప్రభాకర్**

**వరంగల్ ప్రజాదర్బార్ జూన్ 13:**

విద్యార్థుల కృషి కి అధ్యాపకుల మార్గదర్శనం తోడు కావడం తో టీజీ ఈసెట్ -2025 లో గవర్నమెంట్ పాలిటెక్నిక్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని ఇది కళాశాలకు గర్వ కారణం అని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల (వరంగల్) ప్రధానాచార్యులు డా. బైరీ ప్రభాకర్ అన్నారు. గురువారం కళాశాలలో వివిధ శాఖల నుంచి టిజీ సెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో టాప్ 20 ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన అధ్యక్షతన అధ్యాపకులతో కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు, మెమెంటోలు ప్రశంసాపత్రాలు అందజేసి వారి విజయాన్ని గౌరవిస్తు వారు సాధించిన ర్యాంకులు గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ "మా కళాశాల విద్యార్థులు టీజీ సెట్ 2025 లో అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయిలో టాప్ ర్యాంకులు సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఇది సమిష్టి శ్రమకు నిదర్శనం. చదువు పట్ల ఉన్న నిబద్ధత, పట్టుదల, స్థిరమైన లక్ష్య దృష్టితో వారు ఈ స్థాయికి చేరుకున్నారని అన్నారు. విద్యార్థుల ఈ స్ఫూర్తిదాయక ప్రదర్శన మరి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. వివిధ శాఖల అధ్యాపకులు, ప్రోగ్రామ్ ఇన్‌చార్జులు, సహాయ సిబ్బంది సైతం అభినందనీయులని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ర్యాంకుదారులు తన విజయ రహస్యాన్ని పంచుకుంటూ తమకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించిన కళాశాలకూ, పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకూ, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానాచార్యులు డా.బైరీ ప్రభాకర్ ,విభాగాధిపతులు,విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, విజయోత్సవాన్ని మరింత ఉత్సాహంగా చేశారు.



## 90 ఏళ్ల వృద్ధురాలిపై

# అత్యాచారం.!

**యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం**

**బుధవారం అర్ధరాత్రి 90 ఏళ్ల వృద్ధురాలిపై గుర్తు తెలియని**

**దుండగులు అత్యాచారానికి పాల్పడ్డారు**

**ప్రజాదర్బార్, యాచారం, జూన్12:**

హైదరాబాద్ నగర శివారు ప్రాంతం అయిన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. బుధవారం అర్ధరాత్రి 90 ఏళ్ల వృద్ధురాలిపై గుర్తు తెలియని దుండగులు అత్యాచారానికి పాల్పడ్డారు. యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి కథనం ప్రకారం యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో 90 ఏళ్ల ఓ వృద్ధురాలు బుధవారం అర్ధరాత్రి తన ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో కొంతమంది గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించారు. మద్యం మత్తులో ఆమెపై దాడికి ఒడిగట్టారు. ఈ దాడి సమయంలో ఆమె ప్రతిఘటించడంతో వారు అక్కడి నుంచి పరారయ్యారు. గురువారం తెల్లవారుజామున చుట్టుపక్కల వారు ఈ విషయాన్ని గమనించి యాచారం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చుట్టూ ప్రక్కల ఆరా తీశారు. అనంతరం వృద్ధురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వృద్ధురాలిపై అత్యాచారానికి ఒడిగట్టిన నిందితులను పట్టుకునేందుకు పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడిన దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని, 90 సంవత్సరాల వృద్ధురాలిని కూడా వదలకుండా రెచ్చిపోతున్న కామాంధులను పట్టుకొని ఉరితీయాలని ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు పోలీసులను కోరారు.



## ముత్తూట్ ఉద్యోగుల

# రివార్డుల కేసులో కోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, జూన్ 12 (ప్రజా దర్బార్) :**

ముత్తూట్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.11.92 కోట్ల రివార్డుల మొత్తాన్ని దుర్వినియోగం చేసిన ఘటనలో తదుపరి దర్యాప్తుకు హాజరు కావాలని నిందితుడిని హైకోర్టు ఆదేశించిందని ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వారు మాట్లాడుతూ ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓగా సస్పెండ్ అయిన థామస్ పి.రాజన్, ముత్తూట్ ఫైనాన్స్‌లో దక్షిణ భారత దేశానికి బిజినెస్ పెర్ఫార్మెన్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్‌గా గతంలో పనిచేసిన రంజిత్ కుమార్ రామ చంద్రన్ ఇద్దరూ ప్రస్తుతం కొనసాగుతున్న దర్యాప్తు అధికారి ముందు తదుపరి విచారణకు జూన్ నెలలో హాజరు కావాలని కేరళ హైకోర్టు ఆదేశించినట్లు తెలిపారు.

## ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని

# టిపిసిసి ప్రెసిడెంట్‌కు వినతి



**నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 12, ప్రజాదర్బార్:**

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ గురువారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో టిపిసిసి ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోండ దేవయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని కామారెడ్డి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చీకోటి జయప్రదీప్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రెసిడెంట్ తో మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపులు 44 శాతం జనాభా ఉన్నారని వివరించారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయమై టీపిసిసి ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.

## వ్యవసాయ రైతుల్ని

# వెహికల్ చెకప్ నుండి మినయించండి

**పోలీస్ అధికారులకు రైతుల మొర**

**నిర్మల్ జిల్లా ప్రజా దర్బార్ ఫోటోగ్రాఫర్ జూన్ 12**

వ్యవసాయ పని నిమిత్తం రోజు విట్టోలి తరుడా టాక్టి తోపాటు వెళ్లి వ్యవసాయ రైతు కూలీలకు పోలీసు అధికారులు నిర్వహించే వెహికల్ చెకప్ నుండి రైతులకు మినాయింపు ఇవ్వాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు వ్యవసాయ పనులు కొరకు ఒక వెహికల్ పై ముగ్గురు ఇద్దరు పనులకు వెళు ంటారు సాయంత్రం వేళ పనులు ముగించుకొని తిరిగి వస్తున్న సమయంలో వెహికల్ చెకప్ చేస్తున్నప్పుడు రైతులను మినయించాలని కోరుతున్నారు అధికారులు రైతులను గమనించి వారిని విడిచిపెట్టి సమయాన్ని వృధా చేయకుండా చూడాలని పలువురు కోరారు అధికారులు రైతులు పట్ల పనికి వెళ్లే సమయంలో వానలు ఆపకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## రైతు భరోసా పథకం

# వానా కాలం 2025

**మండల ఏఓ ప్రభాకర్ రావ్**



**దోమ, ప్రజా దర్బార్, (జూన్ 12)**

రైతు భరోసా పథకం వానా కాలం 2025 లో కొత్తగా పట్టాలు అయిన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతు భరోసా దరఖాస్తు,పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా వివరాలను సంభంధిత ఏఈఓ లకు ఇవ్వాలని, అదేవిధంగా గతంలో డబ్బులు తీసుకొన్న రైతులు ఎటువంటి వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన 2024 బ్యాచ్

# సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికార్ల బృందం

**మహాదేవపూర్. ప్రతినిధి జూన్ 12, ప్రజా దర్బార్,**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో 2024 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ శిక్షణాధికారుల బృందం పర్యటించారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెనను పరిశీలించి, కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నపల్లి లక్ష్మీ పంప్ హౌస్ సందర్శించి, పంప్ హౌస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ని సందర్శించారు. 2024 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందం సౌరభ్ శర్మ, సలోని చోప్రా, హర్ష చౌదరి,కెరోలిన్ చింగ్తయానమావి, కోయ్యాడ ప్రణయ్ కుమార్, తో పాటు మహదేవపూర్ డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, లైసన్ officer అబ్బాస్, Course డైరెక్టర్ శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ DEE లు సత్యబాబు, సురేష్, A E E,A E, తదితరులు ఉన్నారు.

## జూన్ 19న ఐఎఫ్ఎల్ రైట్స్ ఇష్యూ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 12 (ప్రజా దర్బార్):** ఐఎఫ్ఎల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ నుండి రూ.49.14 కోట్లు సేకరించడానికి ఆమోదం పొందిందని ఐఎఫ్ ఎల్ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వ్యవసాయ వస్తువుల దిగుమతి, ఎగుమతి, వ్యాపారంతో సహా వ్యవసాయ వస్తువుల వ్యాపారంలో నిమగ్న మైన ఐఎఫ్ఎల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ యొక్క రూ.49.14 కోట్ల హక్కుల ఇష్యూ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ ప్రతాప్‌కుమార్ థక్కర్ ఆధ్వర్యంలో జూన్ 19న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమై జూన్ 30 వరకు తెరిచి ఉంటుందన్నారు.

### డిగ్రీ కళాశాలలో 3వ విడత

## అడ్మిషన్లు ప్రారంభం

**నర్సంపేట, జూన్ 12 (ప్రజాదర్బార్):** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 13 నుండి ప్రారంభమవుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు.

రెండవ విడతలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు. దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులు ఎదుర్కొంటే కళాశాల సహాయక కేంద్రాన్ని సంప్రదించవచ్చని, అక్కడ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయబడుతుందని పేర్కొన్నారు. ప్రవేశాలకు చివరి తేదీ జూన్ 19 కాగా, జూన్ 30 నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలతో కళాశాలకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దోస్త్ సమన్వయకర్త డా. పూర్ణచందర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### సత్యనారాయణస్వామి

## ఆలయ హుండి లెక్కింపు



**దండేపల్లి, జూన్ 12(ప్రజా దర్బార్) :** దండేపల్లి మండలం గూడెం గ్రామంలోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయ హుండీని దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ నవీన్ సమక్షంలో లెక్కించగా రూ.8లక్షల,45 వేల ,873 అదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. 87 రోజులకు సంబందించిన హుండిని లెక్కించగా పైన పేర్కొన్న ఆదాయంతో పాటుగా ఒక విదేశి నోటు వచ్చినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చకులు శ్రీ గోవర్ధన రఘుస్వామి, వేదపారాయణదారు డి.నారాయణ శర్మ, అర్చకులు వి. రామక్రిష్ణ స్వామి, జి.సురేష్ స్వామి, సిబ్బంది, శ్రీ సత్యనారాయణ స్వామి సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



**దండేపల్లి, జూన్ 12 (ప్రజా దర్బార్) :** విద్యార్థుల తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాధికారి దుర్గం చిన్నయ్య సూచించారు. దండేపల్లి మండలం గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం అనుమతి తెలిపిన ప్రీ ప్రైమరీ తరగతులు మండల విద్యాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు బలోపేతం అవడానికి ఇది మంచితరణమని గ్రామస్తులంతా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన గుణాత్మక విద్య అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యాయురాలు శ్యామల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, అంగన్వాడి టీచర్ ఉమ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు

## స్వాగతం పలికిన ఉపాధ్యాయులు



**దండేపల్లి, జూన్ 12(ప్రజా దర్బార్) :** దండేపల్లి మండలం వెల్గనూరు ఉన్నత పాఠశాలలో కొత్తగా చేరిన ఆరవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణతో ఉండి బాగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలను బెలూన్లు, మామిడాకులతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వజ్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పాఠశాలలు ప్రారంభం

# విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలకు పంపాలి

**ప్రధానోపాధ్యాయులు పుష్పావతి**

**జూన్ 12 ప్రజా దర్బార్ పెద్దకొత్తపల్లి :** ఈరోజు వరిదేల జమీన్ గడ్డ ఎంపీపీ ఎస్ పాఠశాల కొల్లాపూర్ నందు రీ ఓపెనింగ్ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పావతి ఉపాధ్యాయురాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొని పిల్లలపై పూలు చెల్లి ఘనంగా స్వాగతం పలికారు అదేవిధంగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎండి యూసుఫ్ అలీ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లల్ని బడికి పంపాలని పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని తెలియజేశారు అలాగే విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో ఉల్లాసంగా పాల్గొని చదువులో మంచి ర్యాంకులు సాధించి మనం చదువుకున్న స్కూల్కు మంచి పేరు తేవాలని ఉపాధ్యాయులకు మంచిగా అంకులు సాధించిన ప్రాధాన్యత ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులకు ఎంతో సంతోషంగా ఉల్లాసంగా ఉంటుందని తెలిపారు స్కూల్లో మంచి మార్పులతో ఫస్ట్ ర్యాంక్ సాధిస్తే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మంచి పేరు వస్తుందని చాలా సంతోషంగా ఉల్లాసంగా ఉత్సాహంగా పిల్లలు ఆటపాటలతో అలాగే మంచి చదువు చదివి ర్యాంకులు సాధించాలని అన్నారు పేరెంట్స్ మీటింగ్ తర్వాత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కొత్త పాఠ్య పుస్తకాలు కొత్త డ్రెస్సులు ప్రధానోపాధ్యాయురాలు పుష్పావతి ఎండి ఇసుఫ్ అలీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు కలిసి పిల్లలకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో



విద్యార్థులకు చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించి బలోపేతం చేయాలని ప్రవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన ర్యాంకులు విద్యార్థినీ విద్యార్థులు సాధిస్తున్నారని అన్నారు ప్రధానోపాధ్యాయురాలు పుష్పవతి పేరెంట్స్ మీటింగ్లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి యూసుఫ్, అనిత, రేణుక, విద్యార్థుల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాల్గొనడం జరిగింది

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా పండుగ

**ఎమ్మెల్యే బాలు నాయక్**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**పిల్లల్ని బడికి పంపి, భావి భారతానికి శక్తినిద్దాం**



**దేవరకొండ, జూన్ 12, (ప్రజాదర్బార్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట పండగ వాతావరణం ఏర్పడిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని 10వ వార్డు అయ్యప్ప నగర్ కాలనీ, దేవరకొండ మండల పరిధిలోని సూర్య తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు దేవరకొండ మండల పరిధిలోని భాన్యాబావోజీ తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను, సూర్య తండాలో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వానికి లబ్దిదారుల దీవెనలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నా యని, మనసుంటే మార్గం ఉంటుంది, పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నామని, పేదవాడి కళ్లలో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురు అయినా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వ ఇండ్ల పథకం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు చిరకాల స్వప్నం నెరవేర్చడం నా బాధ్యత అని పేర్కొన్నారు. ఇది దేవరకొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునే తరుణమని వారి ఆశల్ని వమ్ముచేయకుండా దేవరకొండ నియోజకవర్గంలో 20,000మంది పేదలకు ఇండ్లు అందించాల్సిన బాధ్యత నా భుజాలపై ఉందని అన్నారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి అర్హుడికి ఇల్లు ఇవ్వాలన్నది నా ముఖ్య సంకల్పం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు యూనిఫాం, నోట్ బుక్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. బాలల సంక్షేమం ప్రజా ప్రభుత్వానికి



అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. తదనంతరం భవిత పాఠశాల విద్యార్థులకు ఆప్యాయంగా పలకరించి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, శిరందాసు కృష్ణయ్య,



ఎంపిడిఓ డానియల్, హౌసింగ్ డి.ఈ. నాగేందర్ గౌడ్, కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ సర్పంచులు నారాయణ, నర్య నాయక్, శివయ్య, జగన్, లచ్చిరామ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్**

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, జూన్ 12(ప్రజాదర్బార్)** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ అధికారులకు సూచించారు.

గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. సందర్భంగా అధనపు కలెక్టర్ ఎం.సుధీర్ మాట్లాడుతూ... వర్షాకాలంలో దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య లాంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రణాళిక బద్ధంగా కార్యచరణ రూపొందించుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల్లో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని అదేవిధంగా ముందస్తుగానే జ్వరము, దగ్గు, జలుబుకు సంబంధించిన మందులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య అధికారుల సూచించారు.




ప్రతిరోజు ఇంటింటి సర్వే నిర్వహించి ఎలాంటి వ్యాధికి గురయ్యారో నిర్ధారణ చేసి మందులు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేస్తూ త్రాగునీటిని అందించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో మురుగు నీరు నిలవకుండా, పరిసర ప్రాంతాలు పరిశు భ్రంగా ఉంచుకునే విధంగా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూనే ప్రజలను, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో సీజనల్ వ్యాధులను నివారించే అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో డాక్టర్లు, ఆశా వర్కర్లు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సమాచార నిమిత్తం 9702705161 ను సంప్రదించ వలసిందిగా అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిబిసిడిఓ ఉపేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్, వివిధ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com